1954 అక్టోబర్ 7 గురువారం విజయదశమి ప్రాతఃకాలంలో
మహిమాన్వితమైన శ్రీసాయి వైభవం శ్రీబాబూజీగా ప్రభవించినది
ఈ రోజునే సమాధి మందిరంలో బాబా విగ్రహ ప్రతిష్ఠ జరిగినది.
2010 నవంబర్ 13 శనివారం మధ్యాహ్నం గం.1.51ని॥లకు
సమాధానమిచ్చు (సమాధి) స్థితిలో నిశ్చలమూర్తిగా నిలిచినది.

గురుకృప



మిమ్మల్ని ఎలా తీసుకుపోవాలో నాకు తెలుసు.
చక్కగా ఉండండి. మీకేమీ లోటురాదు. నేను చెబుతున్నాను కదా!
ఆ అష్యూరెన్స్ (Assurance) కూడా నేనిస్తున్నాను. శ్రీబాబూజీ

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్ కీ జై! సద్గురు శ్రీసాయినాథుని శరద్బాబూజీ కీ జై!

మహానంద కరుణాకరా! వివేక ప్రభాకరా! అపార ప్రేమాకరా!



# కృప

అనుగ్రహజలధి

ఆరాధనోత్సవ సంచిక

తమ స్వీయ ఆదర్శ జీవన విధానం ద్వారా ప్రబోధించేది ప్రేమతత్త్వాన్నే. అందరికీ పంచిపెట్టేది ఆ ప్రేమనే.
అనుభవింపచేసేది ఆ ప్రేమనే. ప్రేమనే అణువణువునా నింపుతున్న ప్రేమస్వరూపం... శ్రీబాబూజీ



# సత్యం

**సత్యాన్ని అంటిపెట్టుకో! నా అనుగ్రహం నీకెప్పుడూ ఉంటుంది.**

అబద్దాలు చెప్పడం అనేటువంటిది బాబాకు ఇష్టం లేదు. బాబాకు ఇష్టం లేని పని చేస్తున్నాము, ఆయనకు ఇష్టంలేని పనులు చేస్తూ చేస్తూ ఉంటే, మనం ఏదన్నా అడిగినపుడు ఆయన మనకు ఎందుకు చేస్తారు? ఆయనకు ఇష్టమైన పనులు చేయడం ద్వారానే ఆయన మనల్ని కాపాడతారు అని గుర్తుపెట్టుకుంటే మనకు లోపల కొంచెం భయం ఉంటుంది. ఆ భయాన్ని దగ్గర పెట్టుకోండి.

"సత్యాన్ని అంటిపెట్టుకో! నా అనుగ్రహం నీకెప్పుడూ ఉంటుంది" అన్నారు బాబా. అన్నింటికంటే బాబా అసహ్యించుకున్నటువంటిది అబద్దాలు చెప్పటం. ఆయనకంత అసహ్యమైన పని మనం ఎందుకు చేయాలి? ఆయనకే కాదు, మనకే అసహ్యంగా ఉంటుంది, ఆయనదాకా పోనక్కర్లేదు. మనం చెప్పేటపుడు మనకే తెలుస్తుంటుంది, ఎంత అసహ్యమైన పని చేస్తున్నాము అని. కాబట్టి ఎందుకంత అసహ్యంగా ఉండాలి మనం? ఆయన దృష్టిలో మనం ఆయన బిడ్డలుగా ఉండాలి. మన దృష్టిలో కూడా మనం చక్కగా కనిపించాలి. రోజూ మేకప్ చేసుకొని, తల దువ్వుకొని మనం చక్కగా ఉండటానికి ప్రయత్నం చేస్తున్నామే! అట్లాగే మనసును కూడా కరెక్ట్‌గా పెట్టుకుందాము. "మేకప్పు" "మేనికుండేటువంటి కప్పు" కాకుండా, మనసు మీద కూడా కొంచెం కప్పు వేద్దాము. అబద్దం చెప్పేసానయ్యా! అంత చండాలమైన పని చేసాను. ప్చ్.. ఎందుకో బాబా నాతో అలా చేయించారు అంటుంటారు. బాబా ఎందుకు చేయిస్తారు అటువంటి పనులు?

ఎవరు బాబా అనుగ్రహం పొందడానికి అర్హుడు అంటే-ప్రయత్నం చేసి, ఇక నేను ప్రయత్నం చేయలేను అని హెల్ప్‌లెస్‌గా ఫీల్ అయినటువంటివాడు. బాబా ఏమన్నారు? "ఆకలిగొన్నజీవికి అన్నంపెట్టు". అన్నం పెట్టడానికి ఎవరు అర్హుడు అనంటే ఆకలిగొన్నవాడు. మనకు ఆకలి కావాలి, మనం దాన్ని తీర్చుకోలేనటువంటి నిస్సహాయత ఉండాలి. ఎందుకంటే ఆయన అనుగ్రహాన్ని బండ్ల కొద్దీ తీసుకుపొమ్మంటున్నారు బాబా. .......31వ పేజీ......

**నీ ఉనికియే నీ యందలి దైవము. అన్నిటా, అంతటా ఉన్నది అదియే!**



ఆయన దగ్గరేమో అన్‌లిమిటెడ్ స్టాక్ ఉంది. అనుగ్రహాన్ని ఇవ్వడానికి ఆయనకు ప్రాబ్లెమ్ లేదు. కాబట్టి మనలోనే ఏదో ఉంది తెలియకుండా, వాటిని పోగొట్టుకోవాలి. ఎప్పుడూ, అనుక్షణం ఈ Self examination, self analysis, self observation and self correcting ఉండాలి. అదీ సాయిపథం అంటే. అవి కాకుండా ఊరకనే మీరందరూ, మేము వారం వారం సత్సంగానికి పోతున్నాము, మేము స్పీచ్‌లు ఇస్తున్నాము, మాకు పాటలు పాడటానికి అవకాశం ఇవ్వడం లేదు, ఇక్కడ సాయిపథం సత్సంగం అంతా కూడా చెడిపోయింది. మా గొంతు వినే అదృష్టం వీళ్లకు లేకుండా పోయింది అని అనుకుంటే, అవి సత్సంగాలు కాదు. సత్సంగాలనేటువంటివి మన పాట కచేరీలకు వేదిక కాదు. They are not to the Dias for that.

ఎవరికి వాళ్లకు ఒక అద్దం అది. పెద్ద అద్దం సత్సంగం అంటే. ఆ అద్దం ముందు అందరూ కూర్చుని ఎవరికి వాళ్ళు వాళ్లని చూసుకుంటుంటారు. ప్రక్కన వాళ్ళని చూడటం కాదు. అద్దంలో ప్రక్కన వాళ్ళని కూడా చూడవచ్చు, అది వేరే విషయం.

మన ఇండ్లలో ఎన్నో రకాలైనటువంటి కార్యక్రమాల్లో, రకరకాల సమస్యల్లో ఉంటాం కనుక మనకు వీలు పడకపోవచ్చు. కాబట్టి మనలో ఏమి ఉన్నాయి? అని మనల్ని మనం తరచుగా చూసుకునేదానికి ఒక time allot చేస్తాం. ఒక అరగంట, ఒక గంట, వారంలో ఒక గంట మనల్ని మనం చూసుకునేదానికి allot చేసుకోకూడదటయ్యా?

రోజుకి మూడు గంటలసేపు, నాలుగు గంటలసేపు మామూలు అద్దం ముందు నిలబడతామే, కొంచెం ఒక్క గంటసేపు ఆ అద్దం ముందు కూడా నిలబడదాం. మన అనుభవం మీదనే base చేసుకోనుండండి. మన అనుభవమే మనకు అన్నింటికంటే సత్యమైనటువంటిది. "సత్యాన్ని అంటిపెట్టుకో" అన్నప్పుడు మన అనుభవం కంటే మించిన సత్యమేమిటి? మీ అనుభవాన్ని అంటిపెట్టుకొని ఉండండి.

–శ్రీబాబూజీ


**మనం బాబాకు చెందిన వారమనే బాంధవ్య భావనతో ఆయన ప్రేమను అనుభూతి చెందడమే నిజమైన కృతజ్ఞత. - శ్రీబాబూజీ**

‘హరి’ని చేరే గురు‘పథ’ పాదయాత్ర ఇది. ఇది అంతులేని సంపదను ప్రోగుచేసుకుంటూ సాటి మనిషితో పంచుకోలేక పోతున్న మనిషికి – శరణాగతి చెందాల్సింది మన కోర్కెలకు కాదు – సర్వజీవ హృదయనివాసి అయిన ఆ ‘భగవంతునికి’ అని తెలిపే జగద్గురుని జైత్రయాత్ర ఇది. పదండి మనమందరం కూడా కలిసిచేద్దాం ఈ యాత్ర. జరిగిన కాలంలోనిది కదా! సందేహించకండి! గురుదేవులు చెప్పారు కదా! మానసపూజ! ఇది మానసయాత్ర! గురువుమీద ఆధారపడటమంటే ఏమిటో ప్రతి సంఘటనలో దర్శనమిస్తుంది. మనం చక్కగా సద్గురుప్రేమ ఒడిలో సేదతీరుదాం – దర్శించి తరిద్దాం.

ఎప్పుడు ఎక్కడికి వెళ్లాలి, ఎక్కడ ఉండాలి, ఎక్కడ ఏది తినాలి–దేనికీ ప్రణాళికాబద్ధమైన ఆలోచన లేదు. అంతా ఆ చంద్రమౌళీశ్వరునిపైనే భారం. పరమాచార్యులతో సాగిన సుమారు రెండువందల పరివారం. గురుస్వరూపులారా! కొసమెరుపు ఏమిటంటే ఎప్పుడు తిరిగి వస్తారో కూడా తెలీదు. క్షమించాలి–అసలు దేహంతో వస్తారో!... ఒక్కటే లక్ష్యం ‘ధర్మపరిరక్షణ’. తమ పీఠ పరంపరలో గురువులు బోధించిన మార్గనిర్దేశన. అయితే కాలినడకన! ఎప్పుడో ఒక్కసారి పల్లకీలో సాగే వారి పథ సంచాలన. కొండలు, గుట్టలు, అడవులు, నగరాలు, పట్టణాలు, పల్లెలు, గిరిజనులు, హరిజనులు, ఆటవికులు, ప్రతీమనిషి మనసును స్పృశిస్తూ, సాగేది స్వామివారి విజయయాత్ర. ‘ఆధార’ పడితే ఉండే ‘ఆనంద’మేమిటో, భగవంతుని మౌన సంగీత కరుణావిలాసమేమిటో తెలుస్తుంది.

మద్గురుదేవుల జీవితమంతయూ వారి సర్వస్వమూ అయిన సాయినాథునిపై ఆధారభూతమే! వారి మాటల్లో స్పష్టంగా వ్యక్తమయ్యేది. వారి ఉనికికి కారణము ఆ సాయిచంద్రుడే అని! వారి ఉచ్ఛ్వాసనిశ్వాసల్లో శోభించేది వారికి సాయి ప్రాణవాయువు అని. తమ జీవిత సమస్తమూ సాయి ప్రసాదమేనన్న స్ఫురణ సదా ద్యోతకమయ్యేది. సాయివంటి దైవాన్ని తమకు చూపిన వారి గురుదేవుల పట్ల వారికున్న అంతులేని ప్రేమ తమ ప్రతీ చర్యలోనూ దర్శనమిచ్చేది. వారిని చేరిన ప్రతి ప్రాణిని సాయి పదాలను చేర్చాలన్న వారి తపన – ఒక నిత్య ‘తపస్వి’ని దర్శింపచేసేది. ***‘గురుకృప’తో వ్యక్తమయ్యే ఈ అక్షరమక్షరం కూడా వారి ప్రేమామృతమే! సత్పురుషుల సద్దర్శనాలు, సత్యద్రష్టల సన్నిధాన విశేషాలు, మహితాత్ముల మానసాలు, ఇలా ప్రతీదీ వారి కరుణా విలాసమే! శరణు! శరణు! శరణు! గురుదేవా శరణు!***

***– గురుకృప***




**గురువు - గుహుడు - అంతర్ముఖులు. ఎవరికి తగ్గట్టుగా వారికి దర్శనమిస్తారు.**







సంపుటి : 19
నవంబర్ 13

సంచిక : 5
2016

# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...



ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి.
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞాన సౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ ‘సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!’
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది.

– శ్రీబాబూజీ

**లోపలి**  **పేజీలలో**

**సత్యం** –శ్రీబాబూజీ 2
**పథగామి** –గురుకృప 4
**ఆరాధన ఉత్సవం** – గురుకృప 7
**అందరినీ అక్కున చేర్చుకుంటాను** – పార్థసారధి ప్రవచనాలు 9
**ధూళి దర్శనం** – శ్రీబాబూజీ 16
**శ్రీబాబూజీ** – డా॥ శ్రీనివాసుల రెడ్డి 18
**గురుకృపాలహరి** – గురుకృప 26

నిర్వహణ : ***గురూజీ ఆశీస్సులతో - గురుబంధువులు***
**GURUKRUPA**
Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info

# పథగామి

## ప్రతి ఒక్కరికీ తల్లి, తండ్రి, దైవము గురువే.

***నిత్యసంతర్పణం - సద్గురు సాన్నిధ్యం :***

ఆరగిస్తే తీరేది మన ఆకలే అయినా, తెలియని తనంతో అన్నంవద్దని మారాం చేస్తున్నా బిడ్డకు చందమామను చూపో, మరేదో చూపో ఏమార్చి గోరుముద్దలు తినిపిస్తుంది అమ్మ. అలా బిడ్డ ఆకలి తీర్చడం అమ్మకే తెలుసు. శిష్యుని అవసరాన్ని గుర్తెరిగి శ్రేయోమార్గంలో తీర్చిదిద్దడం గురువుకే తెలుసు. అందుకే అన్నారు "సద్గురుమాయి" అని.

కన్నతల్లిది అనురాగం. కనిపెట్టుకున్న తల్లి అయిన గురువుది అనుగ్రహం. అమ్మ అనురాగం-ఆకలి తీరుస్తుంటే, గురుని అనుగ్రహం తనవాడిగా గ్రహించడం ద్వారా ధన్యతనిస్తుంది. గురునితో ఋణానుబంధం-ఎన్నికనిస్తుంటే, గురునితో సంబంధం-ఎరుకనిస్తుంది. గురునితో అనుబంధం సాఫల్యతనిస్తుంది. గురుని ఎన్నిక, గురువు ఉన్నారన్న గురుతు ఇవి రెండూ మన జన్మకు సార్ధకతను ఇస్తాయి.

అన్న సంతర్పణలో వచ్చిన వారందరికీ ఆహారం అందించినట్లే తమ చెంతను చేర్చుకున్న వారందరికీ అర్హతలు చూడక అవసరాన్ని గుర్తించి ఆదరణతో-ఆలంబనను, ఆదరువును, లాలిస్తూ, బుజ్జగిస్తూ-పోషణను, శిక్షణనిస్తూ-నిర్మలత్వాన్ని, నిశ్చింతను, పాలిస్తూ-రక్షణను, అడిగినవన్నీ ఇస్తూ-తృప్తి, శాంతులను, ప్రేమ, వాత్సల్యాలతో-ఆనందాన్ని అందించి, ఇవన్నీ బాబా అడిగిన రెండు పైసల (శ్రద్ధ-సబూరీ) దక్షిణను సమర్పించేలా తీర్చిదిద్దుతూ, ఎదిగిస్తున్నది మనల్ని ధన్యత నొందించేందుకే. ఈ దుస్తర కార్యాన్ని ఆనందంగా నిర్వహిస్తున్న సద్గురునిది అనుగ్రహ సంతర్పణే కదా!

సకల సౌఖ్యాలను, చివరకు తమ జీవితాన్ని సైతం మూల్యంగా చెల్లించి ఆంతర్యంలో తాము దర్శించిన, పొందిన మహోన్నత సత్యానుభవాన్ని అందరికీ అందించే ప్రేమాశ్రయం గురుని హృదయం. తాము పొందిన స్థితిని తన బిడ్డలందరూ పొందాలని ఆకాంక్షించే అమృత హృదయులు సద్గురుదేవులు శ్రీబాబూజీ. పొందినదంతా పంచడమే కదా నిజమైన సంతర్పణ. శ్రీబాబూజీ చేసింది అనుగ్రహ సంతర్పణ- సర్వులకు సాయి ఆశీఃప్రసాద వితరణ. ఇలా మనం పొందిన బాబా ప్రసాదాన్ని పదుగురితో









గుర్తించి సాష్టాంగం చేసేవారంటే అతిశయోక్తి కాదు. 'జగత్తు నాకు గురువు'. కనుకనే నన్ను జగద్గురువనవచ్చు అని పలికిన ఒక అసాధారణ 'సాధారణ' తపస్వి పరమాచార్యులు. మనకేదో ఒక బిరుదులాగా, గౌరవవాచకంగా కన్పించవచ్చు. జగద్గురువు-సద్గురువు ఇలా! ఓ వంక తమ సాధనాప్రస్థానాలు మరోవంక చెంతన చేరిన జీవుల రక్షణా, శిక్షణా, సముద్ధారణకు నేస్తాలు-జగద్గురువులు. తమ జీవితమంతా త్యాగమే! జాతి వైభోగమే! మద్గురుచంద్రులు శరత్ గురుదేవుల చెంతన చేరిన ఎందరో పాశ్చాత్యులు, వైజ్ఞానికులు, దార్శనికులు, చారిత్రకులు, సామాజికవేత్తలు... ఇలా ఎందరో! ప్రతీ అంశంలోనూ వారి లోతును దర్శించి, ఆ సద్గురు చంద్రుని ప్రజ్ఞకు ముగ్ధులయిన వారే! **సద్గురువంటే సారస్వత విశ్వవిద్యాలయం. సద్గురువంటే సర్వజీవ ఆనంద కరుణానిలయం.**

చరిత్రలో కొన్ని సంఘటనలు ఎంతో నిశ్శబ్దంగా, సవ్వడి లేకుండా, సహజంగా, ప్రాకృతికంగా జరిగిపోతాయి. అవి జరిగినపుడు ఎవ్వరూ గమనించరు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, ఆడంబరాలు ఉండవు. కానీ వాటి ఫలితాలు అవని ఉన్నంతవరకు నిలిచిపోతాయి. తరతరాలు వాటి ఫలితాలను పొంది తరిస్తాయి. అలాంటి సందర్భమే పరమాచార్యుల విజయయాత్ర. మతం పేరుతో మనిషి పతనమవుతుండటం - అధర్మవర్తనంలో భారతం అట్టుడుకుతున్న రోజులు అవి. ఆసేతుహిమాచల పర్యంతం తమ అనుగ్రహబోధను, ఆనందస్వరూపాన్ని జాతి, కుల, మత, వయో బేధాల కతీతంగా అందించడానికి వారు స్పందించారు తమ విజయయాత్రతో. మా గురుదేవుల మాటల్లోనే "వారు పొందుతున్న ఈ అభిమానం, గౌరవం ఆయన స్వార్జితమే కానీ, కేవలం ఒక పీఠాధిపతి అవడం వల్ల సంక్రమించినది కాదు. ఎన్నో కారణాల వలన ఆదిశంకరులలోనయినా దోషాలు చూపేవారున్నారు కానీ, శ్రీస్వామివారిని మాత్రం విమర్శించ సాహసించలేరు". ఇంతకంటే ఎలా చెప్పగలం పరమాచార్యుల వైభవాన్ని. ఏమిటి పూజ్య గురుదేవులు వచించిన పరమాచార్యుల 'స్వార్జితం' అనేదే 'గురుకృపాలహరి'లోని ఈ సంకలనాలు. విజయయాత్ర అనగానే ఎవరి విజయయాత్ర, ఎవరికి విజయయాత్ర, ఏం చేసారని విజయయాత్ర. ఇలా అన్నీ శేషప్రశ్నలే! నిజానికి ఇది సద్గురు పరంపర ఈ జాతికి చేసిన హితమెంతో తెలిపే గురువైభవయాత్ర ఇది. మనిషి మూలాల్లోకి చొచ్చుకుపోయి ప్రతీ మనిషిలోని దైవత్వాన్ని మేల్కొలిపే శోభాయాత్ర ఇది. గురు చరణాలను శరణంటే కల్మషమైన చిత్తాన్ని కూడా భగవంతుని పాదపద్మాలకు పరిమళ పూజా పుష్పంగా సమర్పించే సభక్తి యాత్ర ఇది. అడుగడుగునా సద్గురు పదముద్రలు దర్శించుకుంటూ గురునామాలతో



మీరందరూ ఆఘ్రాణించారని ఆశిస్తూ – ఇప్పటివరకు దర్శించిన సంఘటనలు కాలక్రమానుగతములు. ఇకముందు వారి ఆచరణాత్మక జీవన సుగంధాన్ని మనమూ కొంత అలదుకుందాం. పైరగాలి ఎంతోహాయి–పిల్ల తెమ్మెర కూడా మధురమే కదా! ఇదిగో ఈ చిన్న సంఘటనను చూసి, కొంత నేర్చి ముందుకెళ్దాం. పరమాచార్యులు పీఠారోహణ చేసిన క్రొత్తల్లో మఠ నిర్వహణను చూసే అంతరంగికులు ఇలా చెప్పారు "స్వామీ! మీరు అప్పుడప్పుడు మీ సత్యదండమును విడిచి అటూ ఇటూ వెళ్తున్నారు. సన్యాసం స్వీకరించాక 'సత్య'దండము సదా మీతోనే ఉండవలెను" అని. ఇది జరిగిన కొన్నాళ్ళకు యువస్వామి తమ పర్ణశాలలో నిద్రిస్తున్న వేళ అది. ఇంతకుముందు అనుకున్నట్లు వారు ఏనాడూ నాలుగు గోడల మధ్య నిద్రించినది లేదు కదా! లోపల వెలుగుతున్న దీపము కాంతివంతముగా ఉండుటచే నిద్రాభంగము కాగలదేమోనన్న శంకతో మఠ నిర్వహణాధికారి ఆ దీపమును తగ్గించుటకై లోనికి వెళ్ళారు. స్వామి నిద్రిస్తున్నారు. అయితే స్వామివారి అంగవస్త్రముతో వారి నడుమున సత్యదండము కట్టుకొని నిద్రించడం గమనించారు అంతేవాసి. తర్వాతరోజు అడిగిన భక్తునికి చెప్పారు స్వామి. "సర్వకాలములలోనూ సత్యదండము తన శరీరములోని భాగమన్న భావము నిలించేందుకు అట్లా కట్టుకుని నిద్రిస్తున్నానని" సమాధాన మిచ్చిన స్వామిని చూచి నమస్సులర్పించారు భక్తులు. చంద్రశేఖర యతీంద్రుల వంటి వారే ప్రయత్నమును విడువక పరమార్థము నెరుగ అడుగేస్తే మనం మనల్ని విశ్లేషించుకోవాలి కదా!

1914–1918 సం॥కాలంలో పరమాచార్యులు సంప్రదాయ విద్యావిధానానికి మరియు సాంఘిక సంస్కరణలకు ఎంతో ప్రాధాన్యమిచ్చి ప్రోత్సహించారు. రాబోయే సుదినాలకు ఈ నాలుగు వసంతాలు నాందీ ప్రస్తావనలయ్యాయి. శాస్త్ర ప్రావీణ్యమున్న విద్వాంసులను శాస్త్రరత్నాకర వంటి బిరుదులతో ప్రోత్సహించారు. ధర్మజీవనంపై వ్యాసరచన పోటీలను నిర్వహించడం, పేద విద్యార్థులకు విద్యా ఉపకార వేతనాలను ఇవ్వడం, ఉచిత ఆయుర్వేద వైద్య కేంద్రాల నిర్వహణ, సంగీత విద్వాంసులను గౌరవించడం తద్వారా ప్రజాబాహుళ్యంలో భక్తిని పెంపొందించడం.. శాస్త్రజ్ఞులు, ఆచార్యులు, ఇంజనీర్లు, అడ్మినిస్ట్రేటర్లు ఇలా ఎందరో విద్యావంతులు స్వామివారి అనుగ్రహావృత్తమున చేరి అంకితమయ్యారు. ఇదిలా ఉంటే ఇతర మతస్తులు కూడా స్వామివారి చెంతన చేరి వారి వారి దైవాలపట్ల, ధర్మాలపట్ల స్వామివారికి ఉన్న లోతైన అవగాహనను దర్శించి అచ్చెరువొంది ఆనందసంద్రంలో మునిగేవారు. స్వామివారి చెంతకు చేరిన ప్రతీ వ్యక్తి వారిని 'జగద్గురువు'గా







పంచుకోవడంలోనే మనం ఎదగడమున్నదన్న సత్యాన్ని తమ ఆచరణతో చూపుతున్నారు శ్రీబాబూజీ. అలా పంచుకోవడంలోనే మనం గురుని దర్శనం చేసినదానికి నిరూపణ కనిపిస్తుంది.

అంతటా అన్నింటా ఉన్న దివ్యత్వాన్ని దర్శించేటందుకు ఏ కాలానికి అనుగుణమైన ధర్మాన్ని ఆ కాలంలో ఆచరించేందుకు అనువైన సుళువులను సాంప్రదాయాలుగా, వ్యక్తీకరణలుగా మహాత్ములందిస్తే – మూలం నశించి మూఢాచారాలుగా, వ్యర్థ ఆచారకాండగా ఆచరింపబడుతున్నపుడు ఆ మార్గాన్ని శుభ్రపరచి, రాచబాటగా మలిచి సద్గురువు మరలా మరలా అవ'తరించి' తరింపచేస్తున్నారు మనల్ని. నిజానికి వారి ఆ అభయప్రదానమే మనకు ధీరత్వాన్ని ఇచ్చేది. అందులో భాగంగానే బాబా అభయ ప్రధానమిచ్చారు. "చివరికంటా గమ్యం చేర్చేవరకు మిమ్మల్ని విడువను" అని.

గమనంలో వేగమే ప్రధానమై, గమ్యంపట్ల అవగాహన లేని సమాజాన్ని చూస్తున్నాం. మారుతున్న సమాజస్థితి గతులకు అద్దంపడుతూ, సామాన్యుని స్థితికి దిగివచ్చి, చేయిపట్టి నడిపిస్తూ (లీలా ప్రబోధంచేస్తూ) అందర్నీ ప్రగతిపథమైన సద్గురుపథంలో నడుపగల వెలుగుదివ్వె సద్గురువే కదా!

భగవంతుడు సృష్టిని మనకొరకు సృష్టించాడు. ఈ సృష్టిలో ప్రతిదీ మనకు ఆనందాన్ని ఇస్తుంది. మనకు కళ్ళు ఇచ్చాడు. మనం చేయవలసింది, ఈ సృష్టిని కమనీయంగా దర్శించడం. అప్పుడే కరుణా పూరితంగా జీవించడం సాధ్యమవుతుంది. ఈ అవగాహనే, ఆచరణే మనకు హృదయవికాసాన్ని ఇస్తుంది. హృదయవికాసమంటే–ప్రకృతి, మనచుట్టూ ఉన్న సమాజం, జీవితంలో ప్రతి సంఘటనా సద్గురులీలా ప్రబోధాన్ని అందిస్తున్నాయి అన్న అవగాహనలో ఆ సత్సందేశాలు మనలో నిలిచేందుకు హృదయద్వారాలను తెరచి ఉంచడమే. అప్పుడే సద్గురుని సర్వవ్యాపకత్వాన్ని గుర్తించి, ఆస్వాదించి, అనుభవించగలం. (జీవితంలో జరిగే ప్రతీ సంఘటనా సద్గురు లీలా ప్రబోధమే – వారి చెంతకు చేరువ చేసుకునే ప్రణాళికలో భాగమే అన్న శ్రీబాబూజీ మాటల అవగాహన మనలో కలగాలి.). ఈ అవగాహనే మనకి స్వీకరించే శక్తిని, అంగీకారాన్ని, అస్వాదనను ఇస్తుంది. ఇవే మనం గమ్యం చేరుకునే ప్రయాణంలో మార్గసూచికలు, మైలు రాళ్ళు, గీటురాళ్లు. ఇట్టి హృదయవికాసంతో నిరంతర ఆనందాన్ని పొందగలం. – ఇదే సాయిపథంలో ఉన్నదానికి గురుతు అంటారు శ్రీబాబూజీ.

సద్గురు చెంతన, వారి చింతన (అనన్య చింతన)లో జీవితం సంతృప్తిగా, ఆనందంగా సాగిపోతుంది. ఇది వంటబట్టేందుకు గురువు చేసిన వంట



(సత్సంగం–పారాయణ–నామస్మరణ)ను ఆరగిద్దాం, ఆనందిద్దాం. ఆరగిస్తే తీరేది మన ఆకలే అయినా మన ఆనందం–మన తండ్రికి సంతోషాన్నిస్తుంది కదా! ఇదే మన విధి–అదే వారి నిధి. అట్టి ఆనందాన్ని ఆరగించి, జీర్ణించుకున్న బిడ్డది అనుగ్రహ జీవనం. అదే తండ్రికి తగ్గ బిడ్డగా మసలుకోవడం, ఎదగడం, నిలవడం అంటే. సాయిభక్తులమై, సాయిబిడ్డలమై – నేను బాబా సంబంధీకుడను – బాబా నావాడు అన్న నిరంతర ఎఱుకతో కూడిన జీవనమే– 'జీవించడం' అన్న సత్యం తెలియాలి. ఈ సత్యాన్ని అంటి పెట్టుకున్న వాళ్ళు గమ్యాన్ని చేరుకోగలరు.

ఇట్టి ఎరుకతో దర్శించేవారికి ఈ సృష్టిలో అడుగడుగునా సద్గురు ప్రబోధం అడుగడుగునా దర్శనమిస్తుంటుంది, మార్గం తేటతెల్లమవుతుంది. ఇలా ఈ జీవితంలో, జీవన ప్రయాణంలో సద్గురువిచ్చిన అనుభూతులను (వాడని పుష్పాలను) హృదయమనే బుట్టలో ప్రోగు చేసుకుంటూ, మననమనే దారంతో కట్టిన మాల (ఎన్నటికీ వసివాడని, నిత్యనూతనంగా పరిమళాలు వెదజల్లే) సమర్పణే–ఆయన ప్రసాదించిన జీవితాన్ని ఉన్నతంగా మలచి సమర్పించడం, అర్పించడం – ఇదే ఉత్తమునిగా ఎదగడం. మనం అలా ఎదగడంలోనే వారి సంతర్పణకు కృతజ్ఞత సూత్రం (మననమనే దారం) దాగుంది. నేర్చుకోవాలనే దృక్పథం ఉంటే ఈ సృష్టిలో అడుగడుగునా (పాఠాలు, గుణపాఠాలు) సద్గురు లీలా ప్రబోధాలందుతాయి. మార్గాలు ముందుంటాయి. గమ్యం (అంతటా అన్నిటా ఉన్న దివ్యత్వాన్ని దర్శించే దివ్యదృష్టి) అవగాహనకొస్తుంది. లక్ష్యాలు సిద్ధిస్తాయి. ప్రతి రూపంలో భగవంతుని ప్రతిరూపాన్ని దర్శింపచేసేందుకు వారి ఆచరణ మనకు వారు చూపిన మార్గం. ప్రతిరూపంలో భగవంతుని ప్రతిరూపాన్ని దర్శింపచేసేందుకు సద్గురు లీలాప్రబోధం – వారి లీలావినోదం. ఆ ఆచరణను వారి మాటల్లో దర్శిద్దాం. "ఎవరికో దర్శనమిచ్చేందుకు నేను సత్సంగ్ హాల్‌కి రావడం లేదు. నేనొచ్చేది దర్శనం చేసుకునేందుకు. అయినా దర్శనమిచ్చేందుకు మనమెంతటివారం? బాబానే దర్శనీయుడు. అంతమంది సాయిభక్తుల ముందున్నపుడు నాకు 'సహస్రశీర్షా పురుషః సహస్రాక్ష సహస్రపాత్' అన్న వేదసూక్తం స్ఫురణకొస్తుంది. సహస్రశిరస్సులతో, సహస్ర నేత్రాలతో శ్రీసాయి తమ విరాట్ స్వరూపంతో దర్శనమిస్తూ ప్రసన్నదృష్టితో చూస్తున్నారనిపిస్తుంది. అలా ఆ విరాట్ స్వరూపాన్ని దర్శించుకోవడమే నేను చేసేది" అంటారు శ్రీబాబూజీ.




"నా బిడ్డ అడిగితే ఎలా తన సమస్యలకు స్పందిస్తానో అలానే మీరడగిన మీ సమస్యలకు సందేహాలకు స్పందిస్తాను. అలా స్పందించడం మిమ్మల్ని





వారు చేసే క్రియలు దర్శనమిస్తాయి. మచ్చుకు–దీపము వెలిగించడం, ధూపము వేయడం, అభిషేకించడం, ఇలా! సూక్ష్మంగా దర్శిస్తే తమలోని అజ్ఞానమనే చీకటిని తొలగించిన వారి గురువును గుర్తుచేసుకునేది దీపం కావచ్చు. ఎల్లడెలా వ్యాపించి, (వాయువు) తమలోని అంతర్యామిత్వమును ఎరుకపరచిన గురువుకు కృతజ్ఞతగా సుగంధపరిమళంగా ధూపమును సమర్పిస్తుండవచ్చును. ఇలా వారి నుండి శోభించే స్థూలమును దర్శిస్తే అది చివరకు క్రతువుగా మారును. సూక్ష్మమును దర్శించిన అది నడవడిగా గురుని సవ్వడిగా శోభించి, సాటివారిలో కూడా దీప్తించగలదు.

గురుకృపావిశేషంగానే శరత్'చంద్ర'శేఖరుల పదముద్రల దర్శనం సాగుతోంది. జీవిత ఆదర్శాలనే పునాదులపై ఆచరణల ఇటుకలతో, ప్రేమను సందెబంధం (సిమెంట్)గా, భక్తి జలాలతో తడపబడి, నవీనతను ఆహ్వానించే కిటికీలతో, సర్వజనావళికి ప్రవేశమును కల్పించే ద్వారములతో తమ హృదయపీఠమునే సింహాసనంగా, వారి మానసహంసికే దైవానికి పాదపీఠంగా ఏర్పరచినవే 'సత్సంగ' మందిరాలు. మందిర, సత్సంగ ప్రాంగణాలకే పరిమితం కాక ఈ మహితాత్ములు జంగమ తీర్థాల వలె జాతి హితానికై వారే కదిలొచ్చి, ప్రతి మనిషి గుండె తలుపును తట్టారు. వారి మాటల ద్వారా! బోధల ద్వారా! వారి ఆచరణ ద్వారా! మా గురుదేవులు అంటారు "తత్త్వదర్శనులైన సత్పురుషుల యొక్క ప్రత్యక్ష సన్నిధి లభించనపుడు ఆ సద్గురుమూర్తుల దివ్యసన్నిధిని ప్రసాదించగలిగిన వారి జీవిత చరిత్రలు – బోధనలను శ్రద్ధతో అధ్యయనం చేసి, ఆ అధ్యయన సారాన్ని మననం చేసి, దాన్ని హృదయగతం చేసుకొనడం 'కూడా' సత్సంగమే!" అని. కనుక పరమాచార్యుల జీవితాధ్యయనం మనకు సద్గురు దివ్యసన్నిధిని తప్పక ప్రసాదిస్తుంది. సందేహం లేదు. చేయవలసిందల్లా దాన్ని హృదయగతం చేసుకునే ప్రయత్నం – హృదయపూర్వకంగా జీవితంలోని ప్రతి సంఘటనను ఆచరణాత్మకంగా మలచుకునే యత్నం. అలా చేయగలిగితే ప్రతి కొలువు సత్సంగమే – ప్రతి నెలవు సద్గురు సన్నిధానమే.

సద్గురు స్వరూపులారా! 'ఆచరణ'కు ప్రాధాన్యత ఏమీ? అన్న ఆలోచన మనకు కలిగినచో మనం ఒక అడుగు ముందుకు వేసినట్లే! ఏలనన ఆచరించిన జీవికి ఆశ్రయము (సన్నిధానము) లభించగలదన్న దానికి సద్గురుచంద్రుల జీవితాలే తార్కాణాలు. ఇతఃపూర్వం సంచికలలో చంద్రశేఖరుల జనన, విద్యాభ్యాస, పీఠారోహణ అంశాలను అవలోకించుకున్నాము. పరిమళించిన జ్ఞాన సౌరభాలను



ద్వేషం, శత్రుత్వం.

ఎలాగైనా 'మురళీకృష్ణ'ని నాశనం చేయాలి అనే తలంపుతో ఘోరమైన తపస్సు చేసాడు. తపస్సు చేసే రోజుల్లో ఏమీ తినేవాడు కాదు, తాగేవాడు కాదు, రోజూ ఒక గుప్పెడు మట్టి తప్ప! చూసారా! రాజ్యం, రాజ్యసుఖం, భోగభాగ్యాలు, అంతరంగికులతో ఆకాశ విహారాలు, పంచభక్ష్య పరామాన్న సమూహాలతో విరాజిల్లే మహరాజు మట్టి తినే స్థాయికి దిగజారిపోయాడు. శ్రీకృష్ణునికి ఏమైంది? ఏమీ అవలా. ఈతడు మట్టుకు అతని గురించే ఆలోచించి, ఆలోచించి పతనమైపోయి, ఉన్నవి ఊడపీక్కుని, క్షీణించి నాశనమైపోయాడు, మట్టికొట్టుకు పోయాడు. హృదయమే దేవాలయం, ఆ పవిత్రమైన దైవసన్నిధిని, దేవాలయాన్ని కలుషితం చేసేదే ద్వేషం, అసూయ, పగ, శత్రుత్వం. శత్రువు గురించి మనం చేసే చెడు ఆలోచనలు ముందు మనల్నే నాశనం చేస్తాయి అని ఇప్పుడైనా సరై గ్రహిస్తే మంచిది.

“మన ధర్మాన్ని ఆచరించాలి, పర ధర్మాన్ని గౌరవించాలి, అన్నింటినీ రక్షించాలి”. **–మురళీయం**

## గురుకృపాలహరి

“ప్రపంచంలో అన్ని గొప్ప మతాలు ఒకే సత్యాన్ని చెప్తాయి. సత్యాన్ని అభ్యాసం చేయకుండా మతాన్ని అనుసరిస్తే అది గుడ్డివాడిని గుడ్డివాడు నడిపించినట్లే. భగవంతుడికి చెందినవాళ్ళు అందరినీ ప్రేమిస్తారు. ప్రేమే ఈ విశ్వం యొక్క మతం. దయాళువయినవాడు మతాల సరిహద్దులని దాటి అభిన్నమై, పరమ నిశ్చయమైన సత్యాన్ని గ్రహిస్తాడు” అంటారు శ్రీస్వామిరామ. అభ్యాసం చేయని సత్యం – జీవం లేని దేహం లాంటిది. మహాత్ముల జీవితాలను సద్దర్శనం చేస్తే (సత్య) అభ్యాసమే వారి సర్వస్వం. అభ్యాసమంటే ఆచరణం. సద్దర్శనాలన్నీ కరిమింగిన వెలగపండులాగా కొత్తపుంతలు త్రొక్కడం వల్ల మనిషికి మార్గం కరువయ్యింది. అనుష్టానము అంటే 'ఆచరణ' – 'నడవడి' అన్న వివేకార్థము కొరవడి 'ఆచారము' అన్న క్రియార్థమును నింపుకొని పతనమయింది వ్యవస్థ. మహితాత్ములు మాత్రము తమ ఆచరణాత్మక జీవన విధానము ద్వారా దేశకాలాలకు, దేహభావాలకు, కుల మతాలకు, వేషభాషలకు, భాషాబేధాలకు అతీతమై, ప్రతిజీవినీ, ప్రతీజీవి ఆంతర్యాన్ని శుద్ధి చేసి, మనిషి దైవంగా పరిణమించే (మ)హితం చేస్తారు. స్థూలంగా దర్శిస్తే వారి నిత్యజీవితంలో మనకు




**నీవు ఏది కావాలనుకుంటే అది చెయ్యి. ఫలితాన్ని నాకు వదిలిపెట్టు. అంతా నేను చూసుకుంటాను. -శ్రీబాబూజీ**



ఉద్ధరించడానికో, నా కర్తవ్యమనో నేను భావించడం లేదు. మీ సమస్యలకు తగిన పరిష్కారం చూపడం, కష్టాల్ని చేతనయినంతవరకు తొలగించడం, కోరికలను తీర్చడం– ఇదంతా మీపట్ల, బాబాపట్ల నాకున్న ప్రేమకు వ్యక్తీకరణగానే భావిస్తాను. ప్రేమను వ్యక్తం చేసే కొలదీ పెరుగుతుంది – మీరందరూ నాకు బాబా ప్రతిరూపాలే! మీపట్ల ప్రేమను వ్యక్తపరచుకుంటూ బాబాతో బంధాన్ని, అనుబంధాన్ని ఇంకా పెంచుకుంటున్నాను” అంటారు శ్రీబాబూజీ.


మీరు నన్ను ప్రేమిస్తున్నట్లయితే, మీకు నిజంగా ప్రేమ ఉంటే, ఆ ప్రేమ అత్యున్నతమైన ప్రేమ అయితే, ఆ ప్రేమ “రండి, వాడుకోండి! నన్ను ఉపయోగపెట్టుకోండి” అని అంటోంది. ఇంతకుముందు కూడా నేను ఈ మాట చాలాసార్లు చెప్పాను. మీరు నన్ను ఉపయోగించుకోండి. ఉపయోగపడటానికి నేను సిద్ధంగా ఉన్నానని! రండి, నన్ను ఉపయోగించుకోండి. ఉపయోగపడటానికి నాకు ఏ భయమూ లేదు. మీకు గనుక సామర్థ్యముంటే, ధైర్యం ఉంటే, నన్ను ఉపయోగించుకునే సమర్థత ఉంటే పూర్తిగా ఉపయోగించుకోండి అంటారు శ్రీబాబూజీ.

ఇలా గురుదేవుల ఆశ, ఆశయం, ఆకాంక్షల నెరిగి, అర్థమెరిగి, అనుగుణంగా ప్రవర్తించడమే గురువుని ఉపయోగపెట్టుకోవడం. అలా గురుని 'అంటిపెట్టుకోగలం'. గురుపథంలోని పథగాముల లక్ష్యం ఇదే కావాలి. **–గురుకృప**

## ఆరాధన ఉత్సవం

గురుదేవులు (శ్రీబాబూజీ) వ్యక్తము నుండి నిష్క్రమించి ఆరు వసంతాల కాలము పూర్తి అగుచున్నది. వారు అమృతతుల్యులు, నిర్మలమూర్తి, కారుణ్యహృదయులు, సత్యవంతులు, నిత్యస్మరణీయులు. వారి సంస్మరణం నిరంతరమూ సాగుచూనే ఉన్నది. ఇది నిత్యం, ఇది సత్యం.

సత్యమును చేరుటకు నిర్ధిష్టమగు మార్గమును అనుష్టానము గావించి, సత్యముచే పొందబడిన వారే సత్యవంతులు. అట్టి సత్యవంతుని నుండి సత్యము తనకు తానుగానే ప్రకటితమగునప్పుడు ఆ 'సత్యవంతుడు సద్గురువగును'. అట్టి సద్గురువుని అంటిపెట్టుకొనుట అనగా ఆ **'సత్యాన్ని అంటిపెట్టుకోవడమే'**, అందుకే గురువుగారు 'సత్యాన్ని మించినది ఏదీ లేదు' అని (Nothing is precious than truth) చెప్పేది. వారి కలం పేరు 'సత్యకామ'. అనంతమగు సత్యము, అట్టి సత్యవంతుని తన వాహికగా ఎన్నుకొని తనకు తానే ప్రకటించుకొనుట మహామహిమాన్వితమైన ఘట్టము.




**ఆత్మీయత, ఉత్సాహం కలగలసినదే – ఉత్సవం.**

వారి కన్నులు కరుణాపూరితములు, వారి భాషణము వాత్సల్యపూరితము. వారి పాదస్పర్శ హృదయమునకు శాంతినిచ్చును. వారి సాన్నిధ్యమున ప్రజ్ఞ స్థిరమై నిలుచును. వారి సన్నిధిన రక్షణ, పోషణ, శిక్షణ, ఆలన, పాలన, లాలన, ఆదరువు, ఆలంబన, ఇత్యాదులు లభించును. వారి ఆచరణము నుండియే నిరాడంబరత, అపరిగ్రహం, శుచి, శౌచము, నిర్మలత్వం, ఆనందం, తృప్తి, శాంతి, రక్షణ, ప్రేమలు నిరంతరం, అనుక్షణం ప్రసరిస్తూ ఆచార్యత్వము ప్రకాశిస్తున్నది.

మనతో మసలిన గురుదేవులు మనలను వీడక నిత్యమాశీర్వదించుచూ, (గమ్యం చేర్చేవరకు విడువను. నా సమాధి నుండి నా కర్తవ్యాన్ని నిర్వహిస్తాను. నేనెప్పుడూ అప్రమత్తుడనే, నిత్యుడనే అన్న సాంప్రదాయం నుండి ప్రభవించిన అభయం) సమాధానమిచ్చు స్థితి (సమాధి)లో మన కొరకై నిలిచిన నిశ్చల, నిశ్చింత, ప్రశాంతమూర్తి.

నేను ప్రేమించిన నా గురువు చెప్పేటటువంటి అనేక విషయాలను క్షుణ్ణంగా ఆచరించడం ద్వారా వచ్చిన ఆత్మనిబ్బరం, నిగ్రహం, స్థైర్యం, విశ్వాసంతో నా గురువు ఎక్కడికి వెళ్లలేదు – ఇక్కడే ఉన్నారు. ఎప్పుడూ ఉన్నారు, ఉంటారు అన్న అవగాహనతో కూడిన ఎఱుకయే నా దర్శనము. (ఎవరైతే ఈ ఐదున్నర అడుగుల దేహమే సాయి అనుకుంటారో వారు నన్ను చూడనట్లే. ఎవరైతే నేను శిరిడీలోనే ఉన్నానను కుంటారో వారు సాయిని చూడనట్లే. – ***శ్రీసాయి***). దేహము మాత్రమే వారు కాదు, వారి ఆదర్శమే వారు. కనుక ఆ ఆదర్శాన్ని ఉపాసిస్తే వారు ఎప్పుడూ మన దగ్గరే ఉంటూ దిశానిర్దేశం చేస్తూ, రక్షణ కవచంగా ఆశీస్సులందిస్తూ అనుగ్రహవాత్సల్యాన్ని నిరంతరం కురిపిస్తూ అనుగ్రహవంతుల్ని చేస్తుంటారు.

ఆరాధనోత్సవం అంటే గురువు గొప్పదనాన్ని చెప్పడానికి, పొగడటానికిగాక వారి ఆదర్శాన్ని సంస్మరణలో దర్శించి, స్ఫూర్తినొంది, మనలోని బలహీనతలను పోగొట్టుకొని, ఆలోచనా తీరుని తీర్చిదిద్దుకునేందుకై వారు చెప్పిన మాటను పాటించడం, వారు చూపిన బాటన నడవడం అన్నది. కర్తవ్యనిర్వహణముననే వారి సాన్నిధ్యమున నిలువగలము, నిత్యస్మరణము జరుగు నన్న సత్యమెరిగి అనుగుణముగా వర్తించెదము గాక! ఆచరణయే–ఆరాధనము. ఈ ఆరాధనమున ఆత్మీయత (మమత, సమత), ఉత్సాహములే ఆరాధనోత్సవం.

***– గురుకృప***




**గురువు వచ్చింది ఇవ్వడానికేగాని తీసుకోవడానికి కాదు.**



ఉన్నట్లుగా ఉండదట కాని, స్పృహలోకి వచ్చేటప్పటికీ ఒక మూల కూర్చుని కళ్ళు మూసుకున్నట్లు ఎంతోసేపు ధ్యానంలో ఉండి ప్రజ్ఞలోకి వచ్చినట్లు అనిపించిందట. ప్రక్కన గురుబంధువు ఒకతను ఉన్నాడట. స్వామిని దర్శించే భక్తులు ఎవ్వరూ లేరట. అక్కడ పూజారి తోటి గురుబంధువుతో అన్నాడట. "దాదాపు 20 సంవత్సరాల నుండి అర్చకత్వం చేస్తున్నాను. ఒక్క భక్తుడు కూడా రాకుండా ఉండటం నేను చూడలేదు. భక్తులు వస్తూపోతూ, మళ్ళీ క్యూలో వస్తూ దర్శనం చేసుకుంటారు తప్ప ఇలా ఒక్కరు కూడా రాకుండా ఉండటం ఎప్పుడూ జరగలేదు" అన్నారట. ఆ విధంగా జరగడం కాకతాళీయమా అనుకుందామా అంటే గురువుగారు స్వామి దర్శనానికి పోయి ధ్యానానికి కూర్చున్న ప్రతిసారీ అలా జరిగిందని గురుబంధువు నాతో చెప్పాడు. ఈ విషయం మరొకప్పుడు గురువుగారితో చెపితే మనం దర్శనానికి పోవడం ఏమిటి? ఒక్కరు కూడా రాకుండా ఉండటం ఏమిటి? అని ఆశ్చర్యపడి అప్పటి నుండి గురువుగారు స్వామి దర్శనానికి పోలేదట. ఇది విన్న నాకనిపించింది "గురువుగారిపై పరిపూర్ణ అనుగ్రహం కురిపించడానికి శ్రీవేంకటేశ్వరస్వామివారు కల్పించిన సంఘటనే ఇది" అని. ప్రత్యేక దర్శన ఆశీస్సులు ఇచ్చినట్లు అనిపించింది. తిరుమలలో స్వామి సాన్నిధ్య భాగ్యాన్ని–అదీ ధ్యానకోర్సులో ఉంటూ దాదాపు సంవత్సరం ఆ అదృష్టాన్ని పొందడం కేవలం స్వామివారికి, గురువుగారికి ఉన్న ఋణానుబంధమే. ***(తరువాయి భాగం వచ్చే సంచికలో)***

## శత్రుత్వం

***"నీకు వెయ్యిమంది మిత్రులున్నారా? అంత ఎక్కువేం కాదు! నీకు ఒక్క శత్రువున్నాడా? చాలా ఎక్కువ!"***

నీకు ఒక్క శత్రువు ఉన్నా జీవితంలో సుఖశాంతులు ఉండవు. నీ హృదయంలో ఉండే శాంతి, సుఖ సౌధాల్ని కొల్లగొట్టి నిద్రలేకుండా చేయగలదు. ఎవరైనా నచ్చకపోతే దూరంగా ఉండు. అంతేకానీ శత్రుత్వం వద్దు. సాళ్వుడు అనే చాలా గొప్ప రాజు ఉండేవాడు. అతను చాలా ధనవంతుడు, పరాక్రమశీలి, గొప్ప శివభక్తుడు. అన్నీ ఉన్నాయి. ఆఖరికి అతనికి విశ్వకర్మ నిర్మిత విమానం కూడా ఉంది. దాన్ని పూర్తి ఇనుముతో చేసి, చీకటితో నింపాడు. కావున మేఘాల్లో కనబడేది కాదు. కానీ అతనికి శ్రీకృష్ణుడు అంటే చాలా ద్వేషం. శ్రీకృష్ణునితో అతనికి ప్రత్యక్షంగా ఏ గొడవా, శత్రుత్వం లేదు. కానీ శ్రీకృష్ణుడన్నా, అతని చేష్టలన్నా, నడకన్నా, అతని పద్ధతులన్నా ముఖ్యంగా అతని పెదాలపై నాట్యం చేసే చెరగని చిరుమందహాసమన్నా సాళ్వునికి కొండంత కోపం, చిరాకు, పగ,




**గురుని పలుకులో ఆత్మీయత, వారి చూపులో వాత్సల్యం - ఇవే వారికి ఆభరణాలు. మనకు అభయాలు.**

లోపలికి రమ్మని పిలవడం, గురువుగారు తాత పిలుస్తున్నారని లోపలికి పోవడం, అందరికీ విగ్రహమే కనబడటం గురువుగారికి మాత్రం సజీవమైన ఒక దివ్యవర్చస్సుతో ఉన్న మహాత్ముడు కనబడటం ఆ మహనీయునికి గురువుగారికి ఉన్న ఋణానుబంధం ఏమిటో మనకు అర్థం కాదు. గురువుగారి మాటలలో చెప్పాలంటే తిరుమలకు పోయే అందరు భక్తులూ ఆ మహర్షిని చూడటానికి పోతారని అనుకునేవారట. వాళ్ళ నాన్నమ్మ చేతుల నుండి విడిపించుకుని గర్భగుడిలోకి పోబోతుంటే అర్చకులు ఆశ్చర్యంగా చూస్తున్నారట. లోపల తాత నన్ను పిలుస్తున్నారని అంటే వాళ్ళకు ఏమీ అర్థం కాలేదట. బలవంతంగా వాళ్ళ నాన్నమ్మ ఆలయం నుండి బయటకు తీసుకొని వచ్చారట. ఇప్పటికీ వేంకటేశ్వరస్వామి అనుకోగానే ఆ మహనీయుడు, వారి తేజోవంతమైన ముఖం, వారు గురువుగారిని పిలవడం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందట. తరువాత రోజులలో గురువుగారు పరిశోధనలో ఎన్నో వందల సంవత్సరాల క్రితం ఒక మహనీయుడు అక్కడే తపస్సు చేసుకొని సిద్ధిపొందారని, వారు పరిపూర్ణ జ్ఞాని అని తేలింది. ఎప్పుడో సమాధి చెందిన మహాత్ముడు గురువుగారికి ఐదవ సంవత్సరంలో సజీవ చైతన్యరూపంగా దర్శనమిచ్చారంటే గురువుగారు ఆ పిన్న వయస్సుకే ఆధ్యాత్మికంగా ఎంతో ఉన్నతస్థితిలో ఉన్న సిద్ధపురుషులని అర్థం అవుతుంది.

గొలగమూడిలో సమాధి చెందిన సిద్ధపురుషులైన భగవాన్ శ్రీవెంకయ్యస్వామి వారిని దర్శనం చేసుకునేందుకు గురువుగారు పోకమునుపే శ్రీస్వామివారు "వేంకటేశ్వరస్వామి కమతానికి చెందిన ఆయన వస్తున్నారయ్యా" అని అక్కడవున్న భక్తులకు చెప్పడం, కొద్దిసేపటికి గురువుగారు అక్కడకు పోవడం జరిగింది. అందుకేనేమో గురువుగారు చదువుకునే రోజులలో తిరుపతిలో భావాతీత ధ్యానశిక్షణా తరగతులలో పాల్గొనుటకు పదకొండునెలలు తిరుమలలో ఉన్నారు. తిరుమలలో ధ్యానతరగతులలో ఉన్నపుడు గురువుగారికి వచ్చిన అనుభవాలు కోకొల్లలు. సామాన్యంగా అందరిలాగే గర్భగుడిలోకి పోయి విగ్రహాన్ని దర్శనం చేసుకుంటేనే స్వామి అనుగ్రహం ఉంటుంది అనే భావన గురువుగారికి ఉండేది కాదట. తిరుమలలో ఎక్కడ తిరుగుతున్నా స్వామి ప్రెజెన్స్ ఫీలయ్యేవారట. ఎప్పుడుపడితే అప్పుడు స్వామి దర్శనానికి ధ్యానతరగతులలోని విద్యార్థులకు అనుమతి ఉండేదట. అయినా గురువుగారు మాత్రం బయట గాలిగోపురం ఎదురుగా ఉన్న మెట్లుపై కూర్చుని వచ్చేవారు తప్ప లోపలికి పోయేవారుగాదట. ఒకసారి తోటి విద్యార్థులతో కలసి గర్భగుడికి పోయి స్వామిని చూస్తూ





## అందరినీ అక్కున చేర్చుకుంటాను

"నాలుగు విధాలుగా సాధకుడైన నరుడు నన్ను చేరుతున్నాడు. ఆర్తులుగా నన్ను సమీపించువారు కొంతమంది జిజ్ఞాసువులుగా నన్ను సమీపించువారు కొంతమంది. అర్థార్థులై నన్ను స్మరించువారు ఇంకొందరు. జ్ఞానులై నన్ను చేరుకొనువారు మరికొందరు.

వీరిలో జ్ఞాని ఉత్తమ స్థితిని పొందినవాడవుతున్నాడు. అతడు నాతో యోగస్థితిని అనుభవిస్తున్నాడు. నాయెడల అనన్య స్థితిని కలిగియుండి, ఏ కారణము లేకుండగనే నన్ను ప్రేమించగలుగుతున్నాడు. దానితో అతడు నాకు పరమ ప్రియుడవుతున్నాడు.

ఆర్తి అంటే బాధ. ఒక విధమయిన ఇబ్బంది. మనస్సును మెలిపెట్టే ఇబ్బంది. ఇది జీవించడం చేతకాకపోవడం వల్ల కలుగవచ్చు. అంటే అజ్ఞానం వల్ల పొరపాట్లు జరిగి, దాని ఫలితంగా ఈ బాధ అనుభవానికి వస్తుందన్నమాట.


బలహీనతల వల్ల బాధలు కలుగవచ్చు. తెలియక పొరపాటు చేస్తే అది అజ్ఞానమవుతుంది. తెలిసి పొరపాటు చేస్తే అది బలహీనత అవుతుంది. ఇది కూడనిపని అని తెలిసి కూడా దానిని చేయకుండా ఉండలేకపోతున్నాము అనుకోండి అది బలహీనత. ధూమపానము, త్రాగుడు, జూదము మొదలయినవన్నీ బలహీనతలే! వాటికి లోనయినవారిలో అవి కూడని పనులని తెలియని వారెవరుంటారు. కనుక అవి బలహీనతలవుతాయి. దురభ్యాసాలవుతాయి. వారికున్న తెలివితేటలు ఈ దురభ్యాస స్థితిని నిలువరించలేకపోతున్నాయి. దానితో వారు ఆర్తి చెందుతున్నారు. నానావిధ బాధలకు గురి అవుతున్నారు. ఒక్కొక్కప్పుడు కాలం కొన్ని మార్పులను తీసికొని వస్తుంది. మానవజీవితంలో! ఆ మార్పులకు తట్టుకొనే శక్తి మానవుని మనస్సుకు లేనప్పుడు ఆ మనస్సు ఆర్తి చెందుతుంది. విలవిలలాడుతుంది. నిస్సహాయస్థితిని అనుభవిస్తుంది. ఏది ఎందుకు జరుగుతున్నదో అంతుబట్టని స్థితిలో తాత్కాలికంగా అది పడిపోతుంది. జీవితంలో త్రోసుకు వస్తున్న మార్పులను తట్టుకొనలేని స్థితిలో మానవుని మనస్సు చెందుతున్న ఆర్తి ఇది. జీవనస్థితిగతుల నడుమవచ్చే వ్యాధి బాధలు, వీటన్నింటి వలన అనుభవానికి వచ్చే అనిశ్చితస్థితి మానవుడిని ఆర్తి చెందేటట్లు చేస్తుంది. ఇది నాల్గవ విధమయిన ఆర్తి. ఇలా మానవుడు ప్రధానంగా నాలుగు విధాలుగా ఆర్తి చెందేటందుకు అవకాశముంది.



ఆర్తిని అనుభవిస్తున్నవేళ. దానిని తట్టుకొని నిలబడటానికి, దానినుండి బయటపడటానికిగాని, తన శక్తియుక్తులు తనకు చాలని స్థితి ఏర్పడుతుంది. దానిలో తోటివారిలో తగినవారిని చూసి, వారి సహకారాన్ని కోరి పొందవలసి వస్తుంది. అంటే ఏం జరుగుతున్నది? సృష్టి రూపంలో దైవాన్ని అతడు ఆశ్రయిస్తున్నాడన్నమాట. ఇది ఒక సోపానం. తోటివారి నుండి సహకారాన్ని అందుకొంటున్నప్పుడు, సహకారంతో పాటుగా వారిలో కొందరినుండి కొన్ని సలహాలు కూడా అతనికి అందివస్తూ ఉంటాయి. "మీరింత ఆర్తిలో ఉన్నారు. ఫలానా చోట ఫలానా మహనీయుడున్నాడు. ఆయనను ఒకసారి దర్శిస్తే బాగుంటుంది. మీరింత ఇబ్బందిలో ఉన్నారు. జరుగుతున్న మానవ ప్రయత్నానికి తోడుగా మీరు సుందరకాండము పారాయణ చేస్తే బాగుంటుంది. మీరింతగా వ్యధ చెందుతున్నారు. ఒకసారి ఫలానా పుణ్యక్షేత్రాన్ని దర్శించిరండి. మనసు కుదుట పడుతుంది. మీ కలత బోధపడింది. దైవానికి ఇలా మొక్కుకోండి. మీకు దారి దొరుకుతుంది" ఇలాంటి సలహాలు అందుతూ వస్తాయి. ఈ సలహాలే ఆర్తి చెందినవాని మనస్సును క్రమంగా దైవం వైపుకు మళ్ళిస్తాయి. దానితో అతడు కనబడుతున్న సృష్టిరూపంతోపాటుగా, దానికి నేపథ్యంగా ఉన్న దైవం యొక్క సూక్ష్మరూపానికి కూడా దగ్గరవుతాడు. ఆ లభించిన సలహాలలో తన పరిణామానికి ఏది దగ్గరగా ఉందో దానిని అనుసరించి, సూక్ష్మరూపుడైన ఆ దైవానికి కూడా నమస్కరిస్తాడు. ఇది రెండవ సోపానం.

ఇలా సోపానాల మీదుగా సాగుతూ ఉండగా దైవంతో శ్రుతి కుదురుతుంది. దైవం అతడిని అనుగ్రహిస్తాడు. అతని ఆర్తి ఉపశమించడం మొదలుపెడుతుంది. బాధల నుండి కొంతలో కొంత బయటపడటం జరుగుతుంది. అమ్మయ్య! దైవం మన మొర వినిపించుకున్నాడు అనిపిస్తుంది. దానితో దైవం యెడల గురి కుదురుతుంది. అతడున్నాడు కదా అన్న ధైర్యం కలుగుతుంది. అతడి అభయముద్ర అనుభవానికి అందుతుంది. ఇది మూడవ సోపానం. దైవాన్ని రుచి చూడగలిగిన స్థితి ఇది. దేవుని ప్రేమను తగుమాత్రంగా అనుభవించగలిగిన స్థితి ఇది.

పరిస్థితులు కొంతలో కొంత కుదుటపడుతున్నాయి. ఆర్తియొక్క తీవ్రత కొంతలో కొంత ఉపశమిస్తున్నది. దైవానుగ్రహం అందివస్తున్నది అని తెలుస్తున్నది. కాని ఆ అనుగ్రహాన్ని ఇంకా పొందాలి అనిపిస్తుంది. ఆ అవసరం కనిపిస్తుంది. దానితో జిజ్ఞాస ప్రారంభమవుతుంది. ఆర్తి క్రమంగా జిజ్ఞాస రూపాన్ని ధరిస్తుంది.







పట్ల మనకున్న మమతపోయి అన్ని మతాలపట్ల సమతాభావం కలుగుతుంది. దీనిని సాధింపచేయడానికి మనకు గురువుగారు అంతగా శ్రమపడి మనకు ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నారా అనిపిస్తుంది.

సమర్ధ సద్గురు సాయినాధుని నిరంతరం గుర్తుపెట్టుకునే సాధనలో భాగం బాబా చరిత్ర పారాయణ. బాబా ద్వారా భక్తుడు పొందిన అనుభవాలే, వారి లీలలు. అందరు మహాత్ములలాగా బాబాకు తల్లిదండ్రులు, ఊరూ,పేరూ, ఏవీ మనకు తెలియవు. అందుచేత భక్తులకు కలిగిన అనుభవాలే బాబా చరిత్ర, రోజూ కొన్ని అధ్యాయాల చొప్పున వారానికి పూర్తి చేయడమే పారాయణ అయితే అది కేవలం యాంత్రికమవుతుందని, పారాయణ గ్రంధాలలోని ఉపోద్ఘాతంలో ఇచ్చిన తంతు కేవలం తతంగమేనని ఎటువంటి నియమనిబంధనలు లేకుండా రిలీఫ్‌గా, రిలాక్స్‌డ్‌గా చదవడమే సరైన పారాయణ అని గురువుగారు చెపుతుంటారు. **'పరాయణత్వంతో చేసేది పారాయణ'** అని, మనకు ఇష్టమైన నవలను మనం ఎంత ఆసక్తితో ఎన్ని పనులున్నా అవతల పెట్టి ఎంతో డీప్‌గా ఇన్‌వాల్వ్ అయి చదువుతామో అలా బాబా చరిత్రను చదవాలని, పారాయణ చేసే విధానాన్ని గురువుగారు చెపుతారు. ఇన్ని పేజీలు చదవాలని, ఇన్ని లీలలు చదవాలని నియమం లేదు. రోజుకి ఒక లీలనైనా ఇన్‌వాల్వ్ అయి చదివి దానినే మననం చేసుకుంటే చాలని ఆ రోజంతా ఆ లీలలో జరిగిన సంఘటనలు, ఆ లీలే మనకు జరిగితే మనం పొందే అనుభూతి, ఆ లీల చేయాలంటే బాబాలో ఉన్న అద్భుతస్థితి అలాంటి భావాలను మనసునిండా నింపుకొని అదే సాధనగా చేయగలగాలని గురువుగారు చెపుతుంటారు. బాబా చరిత్ర చదివేటపుడు మనలను మనం మర్చిపోయి లీలలలో మునిగిపోవాలని అప్పుడే సాయిలీలలోని అద్భుతాన్ని ఆస్వాదించగలమని, అప్పుడే నిజమైన పారాయణ చేసిన ఫలితం జరుగుతుందని గురువుగారు పదే పదే చెపుతుంటారు. **అన్ని జీవులలో వున్న చైతన్యం 'సాయి'** అనే ఎఱుక మనలో నిరంతరం కలిగి ఉండటమే నిజమైన పారాయణ లక్ష్యం అని, "అలా అనుభూతి పొందకుండా చదివిన పారాయణ పారాయణే కాదని" గురువుగారి అభిప్రాయం.

తిరుమలతో గురువుగారికున్న అనుబంధం అంతా ఇంతా కాదు. ఐదు సంవత్సరాల వయస్సులో వారి నాయనమ్మగారితో తొలిసారి 1959 ప్రాంతంలో తిరుమల వచ్చి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి గర్భగుడిలోకి పోతే స్వామి విగ్రహం స్థానంలో ఒక ఋషి కూర్చుని కనిపించి రెండుచేతులతో గురువుగారిని



మననం చేసుకోవడం, అనుభవాలను ఇతరులతో పంచుకోవడం తప్ప, వేరే ఏమీ కాదు అంటారు. గురువుగారిని చూస్తుంటే **"సాయిమహిమకు సాక్ష్యం చెప్పడానికి అవతరించిన అవతారమూర్తి"** అనిపిస్తుంది. ఏ విధంగా వాచా చెప్పకుండా సద్గురుసాయినాథుడు అనుభవపూర్వకంగా అందర్నీ అనుగ్రహిస్తున్నారో అదేవిధంగా మనం మనస్సులో కోరుకున్నా సరే గురువుగారు బాబా దయ అని అంటారు తప్ప నా ప్రతిభ అని అనరు. కనుక **"సద్గురుసాయినాథుని మహిమకు సజీవరూపం"** మన గురువుగారు. సత్యాన్వేషణ ధ్యేయంగా కలిగిన గురువుగారు ఏ విషయమైనా సరే ఎంతో లోతుగా, నిశితంగా, తార్కిక దృష్టితో చూస్తారు. వారికి సత్యంపట్ల ఉన్న ఆసక్తి వలన చారిత్రాత్మకమైన సంఘటనలన్నింటిని మనం పుస్తకంలో చదివి నమ్మినట్లు నమ్మరు. వాటి వెనుకవున్న యదార్ధగాథలను తెలుసుకోవాలన్న తపనతో ఎంతో డీప్‌గా ఆలోచిస్తారు. అందుచేతనే వారికి చరిత్రలోని (పురాణాలు, ఇతిహాసాలు) సత్యాలను తెలుసుకోగలిగిన సునిశిత దృష్టి అలవడింది. రహస్యార్థకంగా ప్రతిపాదించబడి ఉన్న ఎన్నో విషయాలను వారి తార్కిక దృష్టితో ఆలోచించి వాస్తవంగా జరిగిన విషయాన్ని తెలుసుకోగలుగుతారు. ఏ విషయాన్నైనా గ్రుడ్డిగా నమ్మి ఆచరించి, బోధించే కోవకు రారు గురువుగారు. ఏ విషయమైనా వారు క్షుణ్ణంగా తెలుసుకొని, సత్యాన్ని తెలుసుకోవాలని ఆసక్తితో అడిగే జిజ్ఞాసువులకు మాత్రం విశదీకరిస్తారు. మామూలుగా జగత్తులో తెలిసింది కొంతైనా సరే తమకు సర్వం తెలుసునన్న భావాన్ని ఇతరులలో కలిగించి ప్రజలను మభ్యపెడతారు గురువులైనవారు. వారికి అఖండ ప్రజ్ఞ ఉన్నా సరే ఏమీ తెలియనట్లు ఉంటారు శ్రీబాబూజీ. ఎవ్వరూ ఏ విషయాన్నైనా సరే ఆసక్తిగా అడిగితే వాళ్ళలో ఉన్న జ్ఞానతృష్ణను బట్టి చక్కటి ఉపమానాలతోటి విశదీకరణగా చెపుతారు. గురువుగారికి ఎన్నో విషయాలలో ఎంతో పరిజ్ఞానం ఉన్నా చరిత్రమీద మాత్రం ఎంతో మక్కువ ఉంది. ప్రస్తుత సాంఘిక పరిస్థితుల నుండి వెనక్కిపోతూ సృష్టి పుట్టుకవరకు పోతూ మనలను కూడా వారితో తీసుకొనిపోతున్నారా అన్నట్లు కంటికి కట్టినట్టు చారిత్రాత్మిక సన్నివేశాలను ఎక్స్‌ప్లెయిన్ చేస్తారు. మనిషి ప్రిమిట్యూర్‌గా ఎలా ఉన్నాడు. అప్పటి మనిషి మానసిక పరిస్థితి ఏమిటి? ఏ విధంగా మానవత్వం దిగజారుతూ ఈ రోజు మానవత్వమే లేకుండా ఎలా మనుగడ సాగిస్తున్నాడన్న విషయాన్ని ఎంతో ఆవేదనతో విశదపరుస్తుంటే మన పరిస్థితి ఏమిటి అన్న ఆలోచన మనకు రాకమానదు. చరిత్రలో జరిగిన ఎన్నో సంఘటనల వెనుకనున్న యదార్ధ సంఘటనలను తెలుసుకుంటే మతం




**కోపాన్ని జయించేందుకు మనం బాబాలా అవ్వనక్కరలేదు. మనం మనుషుల్లా ఆలోచించగలిగితే చాలు.**






ఇది నాల్గవ సోపానం. నాల్గవ సోపానం దగ్గరకు వచ్చేసరికి ఆర్తుడు జిజ్ఞాసువుగా రూపొందుతున్నాడు.

జిజ్ఞాస అంటే తెలుసుకోవాలన్న కోరిక. దేవదేవుని దివ్యానుగ్రహం కొంతలో కొంత అనుభవానికి వస్తున్నది కనుక, తగుమాత్రంగా ఆ అనుభూతి అందుతూ ఉన్నది కనుక దానిని గూర్చి మరికొంతగా తెలుసుకోవాలని మనస్సు ఉత్సాహాన్ని చూపిస్తుంది. అందులోనూ ఆర్తి కొంతవరకు తీరింది ఇంకా కొంతమేరకు తీరవలసి ఉంది. ఆ తీరవలసిన ఆర్తికోసం దైవశక్తిని మరింతగా ప్రసన్నం చేసుకోవలసిన అవసరం కనబడుతుంది. దానితో దేవదేవుని గూర్చి మనస్సునకు జిజ్ఞాస కలుగుతుంది.

ఆర్తి కొంతవరకు తీరింది కనుక, ఆ మేరకు దైవశక్తిపైన విశ్వాసం ఏర్పడుతుంది. ఇంకా కొంతవరకు తీరవలసి ఉన్నది. కనుక ఆ మేరకు దేవదేవుని యెడల జిజ్ఞాస ఏర్పడుతుంది. ఇలా విశ్వాసానికి జిజ్ఞాస తోడై, కథ మరింత ముందుకు సాగుతుంది. దేవదేవుని తత్త్వాన్ని గురించి, అతడి చరిత్రలను గురించి, అతడు ధరించిన మూర్తులను గురించి, ఆయా మూర్తుల రూపంలో అతడు చూపుతున్న వైభవాలను గురించి, అనేక విధాలుగా అతడు చూపుతున్న లీలా విశేషాలను గురించి తెలుసుకొంటూ ఉండటం, చెప్పుకొంటూ ఉండటం, అధ్యయనం చేస్తూ ఉండటం, అనుభూతి అందుకునే ప్రయత్నాన్ని చేస్తూ ఉండటం జరుగుతూ ఉంటుంది. ఇలా ప్రవర్తిస్తున్న వేళలో మానవుడు ఒక విద్యార్థిగా గోచరిస్తాడు. దేవదేవుని గూర్చిన అనేకానేక అంశాలను గూర్చిన అధ్యయనం చేయాలన్న ఉత్సుకతను చూపిస్తూ ఉంటాడు. అవన్నీ తనకు కూడా అన్వయింపబడాలని, ఆ అనుభూతి అంతా తాను కూడా అందుకోవాలని మనసారా కోరుకుంటూ ఉంటాడు.

జిజ్ఞాస ఇలా కొనసాగుతూ ఉండగా, మానవుడు క్రమంగా అర్థార్థిగా రూపొందుతాడు. ఇలా అతడు అయిదవ సోపానంలోనికి అడుగుపెడుతున్నాడు. జిజ్ఞాసవల్ల అనేకానేక అంశాలు తెలుస్తూ వస్తున్నాయి. ఆ అంశాలలో కొన్ని విశేషాలు, కొన్ని వైభవాలు, కొన్ని లీలలు, కొన్ని మహిమలు గోచరిస్తూ ఉన్నాయి. ఇవన్నీ తెలియవస్తున్న మీదట ఆర్తి అప్పటికే తగ్గుముఖం పట్టింది కనుక జిజ్ఞాస అందిస్తున్న ఈ విశేష సాయంతో జీవితంలో తాను పొందదలచిన ప్రయోజనాలను పొందాలని, వాటినన్నింటినీ సాధించుకోవాలని మానవుడికి అనిపిస్తుంది. అర్థమంటే ప్రయోజనం. అర్థార్థి అంటే ప్రయోజనాన్ని ఆపేక్షిస్తున్నవాడు. ఇప్పుడతడు వివిధ ప్రయోజనాలను ఆపేక్షించడంతో అతడి నుండి ప్రయత్నం ఇక ముమ్మరంగా సాగుతుంది. జిజ్ఞాస కూడా ప్రయోజనాపేక్షతో




**సత్యము, ప్రేమ, తృప్తి, ఆనందము - ఇత్యాది గుణములే కవచములు.**

మిళితమవుతుంది.

ఎక్కడ ఏ దేవతా మూర్తులకు ఏయే మహిమలున్నాయో, ఏయే క్షేత్రాలు ఎలాంటి శక్తియుక్తులను సంతరించుకొన్నాయో, ఏయే మంత్రోపాసనలకు ఎలాంటి ఫలితాలు వస్తున్నాయో వీటన్నింటి వివరాలు వీరు సేకరిస్తూ ఉంటారు. తాము పొందదలచిన ప్రయోజనాలకు ఆయావివరాలకు ముడిపెడుతూ ఉంటారు. ఒక్కో ప్రయోజనం సాధించడం కోసం ఒక్కొక్క మూర్తిని ఒక్కొక్క మంత్రాన్ని ఎంచుకుంటూ ఉంటారు. అలా ఎంచి, వరించి, ఆ ప్రయోజనాన్ని పొందే ప్రయత్నం చేస్తారు. ప్రయోజనాలు అనుభవానికి రావడాన్ని బట్టి ఫలానా దేవతామూర్తి తొందరగా పలుకుతాడని, ఫలానా మూర్తి ఆలస్యం చేస్తాడని, తమ అనుభవాలు చెబుతూ ఉంటారు. ఫలానా మంత్రం తొందరగా ఫలిస్తుంది. ఫలానా మంత్రమయితే ఆలస్యంగా ఫలిస్తుంది. ఈ మంత్రానికయితే నిష్ఠకావాలి. ఆ మంత్రానికయితే ఎక్కువ నిష్ఠ అక్కరలేదు. అంటూ తమ అనుభవాన్ని పురస్కరించుకొని, ఆయా మంత్రాలమధ్య ఉన్న బేధాలను ఏకరువు పెడుతూ ఉంటారు. అలాగే క్షేత్రాల మధ్య కూడా! ఒక ప్రక్క దేవుడు ఒక్కడే అని అనిపిస్తున్నా మరొక ప్రక్క దేవుడు వీరికి ఇన్ని విధాలుగాను గోచరిస్తూ ఉంటాడు. ఇన్ని ఎక్కువ తక్కువ అనుభవానికి వస్తాయి. మనస్సు అలా తూకం వేస్తూనే ఉంటుంది. తూకంలో మొగ్గిన దేవతామూర్తులకు అప్పటికి మెచ్చుకోలు లభిస్తుంది. మొగ్గనివారు ఉపేక్షింపబడుతూ ఉంటారు. ఈ తూనికలను చూస్తూ దేవదేవుడు నవ్వుకుంటూ ఉంటారు. అర్థార్థులు మాత్రం లభించిన ప్రయోజనాన్ని బట్టి మార్కులు వేస్తూ ఉంటారు. తమ నుండి మార్కులు పొందడం ఆ దేవతా మూర్తికే ఒక ఘనత సుమా! అన్నట్లు ప్రవర్తిస్తూ ఉంటారు. అతని పూజలు, పునస్కారాలు, యజ్ఞయాగాలు ఇలా ప్రయోజనాపేక్షతో పెనవేసుకొని సాగుతూ ఉంటాయి.

అర్థార్థియై ప్రయోజనాపేక్షతో ముందుకు సాగుతూ ఉండగా ఎప్పటికో ఒక శుభవేళ దైవానుగ్రహ విశేషాన అతడికి జ్ఞాననేత్రం తెరుచుకుంటుంది. జ్ఞానస్థితి (ముముక్షత్వం) అనుభవానికి రావడం మొదలు పెడుతుంది. ఇది ఆరవ సోపానం. ఆఖరి సోపానం ఈ స్థితిలో ప్రయోజనాపేక్ష అన్నది కరిగిపోతుంది. **మనకు ఎప్పుడు ఏమి కావాలి అన్నది మనకన్నా బాగుగా తెలిసినవాడు దైవం అన్న ఎరుక లభిస్తుంది.** దానితో అతడిని ఇది కావాలి, అది కావాలి అని అడగడమన్నదే మనకు తెలియనితనం. ఒకరకంగా అది మనకు మనంగా వెలితిపడటమే! మనం అడిగినా, అడగకపోయినా కావలసిన









సాయినాథుని గురువుగారు చూచినన్ని కోణాలలో ఇంతవరకు ఎవ్వరూ చూడలేదన్నది నిర్వివాదాంశం. బాబా లీలలను గురువుగారు వ్యాఖ్యానించినట్లుగా ఎవ్వరూ వ్యాఖ్యానించలేరని నా ప్రత్యక్ష అనుభవం. అద్భుతమైన బాబా తత్వంతో తాదాత్మ్యం చెందుతూ సాయినాథుని ఆనందస్థితిని నిరంతరం అనుభవిస్తూ ఆ తన్మయత్వంలో సంచరిస్తున్నారా అన్నట్లుగా ఉంటుంది గురువుగారి నడవడిక.

సమర్థ సద్గురు సాయినాథ్ మహరాజ్ తమ అవతార కార్యాన్ని సమాధినుండి కొనసాగిస్తానన్నారు. అది నిత్యసత్యం. అంటే మనం స్థూలంగా శిరిడీలో చూచే సమాధిగాదు. వారి స్థితిని అనుభవిస్తున్న ఏ మహనీయుని రూపంలోనైనా వారు తమ అనుగ్రహాన్ని అందరికీ పంచగలరు. **'సాయినాథుడు తమ అవతార కార్యానికి ఎన్నుకొన్న పవిత్రదేహం గురువుగారని'** నా భావం. సద్గురు సాయినాథుని ద్వారా ఎన్నో అద్భుతమైన లీలలు జరుగుతున్నాయి. ఎంతో మహిమ ప్రకటమైనా సరే "నేను కాదు చేసేది" అని, కష్టాలలో వచ్చినవారికి "అల్లామాలిక్ హై", "అల్లా అచ్ఛాకరేగా" అని, నేను భగవంతుని బానిసననీ అనేవారు. చేసేది, చేయించేది అల్లానే అని అనేవారు తప్ప వారు చేస్తున్నామన్న భావం వారికి ఉండేది కాదు. వారి నుండి ప్రకటమైన అద్భుత లీలలన్నీ సహజాతి సహజంగా జరిగేవి. శిరిడీకి రావడం భగవంతుని ఆజ్ఞ అనేవారు. అది నిజమైన బాబా సాంప్రదాయం. అందుకనే సుప్రసిద్ధ చరిత్రకారుడైన దాసగణ్ మహరాజ్ మొదట విమర్శనాత్మక దృష్టితో సాయిసన్నిధికి వచ్చినా అసంఖ్యాకంగా వస్తున్న భక్తుల అనుభవాలను చూచి ఆశ్చర్యపడి ఒకే ఒక్క మాటలో బాబాను **"భగవంతుని మహిమకు సాక్ష్యం చెప్పడానికి వచ్చారా"** అని అనిపించింది అన్నాడు. భగవంతుడు.... తనను ప్రకటించుకొనే సాధనంగా బాబాను సెలెక్ట్ చేసుకున్నారని అనుకొనవచ్చును.

సద్గురు సాయినాథుని శరత్‌బాబూజీని చూస్తుంటే "బాబా ఆచరించి మనకు చూపిన సద్గురు సాంప్రదాయానికి ప్రతీక వీరు" అనిపిస్తుంది. ఎందరో ఆర్తులు వాళ్ళ కష్టాలు గురువుగారికి చెప్పుకొని పోగొట్టుకుంటున్నా, "అంతా బాబా దయ" అంటారుగాని, "నేను పోగొట్టానని" ఒక్క మాట కూడా అనరు. మీరే కదా మాకు ప్రత్యక్షదైవం, సద్గురువు అంటే– వెంటనే చెంపలేసుకుంటూ "సాయిబాబా వారు ఎక్కడ? మనం ఎక్కడ? వారితో మనం పోల్చుకోవడమా" అని ఖండిస్తారు. సాయిబాబాకు నేను బానిసను. నేను చేసే సత్సంగాలు, పత్రిక నడపడం అన్నీ సాయిస్మరణకు నాకు ఉపకరణాలు తప్ప, నాకు తెలుసని, మిగిలినవాళ్ళకు తెలియదని భావం కాదు. నాకు తెలిసిన విషయాన్ని మరలా



ఎప్పుడూ చెపుతుంటారు **'నిరంతరం నామం చేసుకొమ్మని'** సాయిబాబా నామం గురువుగారు ఎలుగెత్తి చెపుతుంటే ఎంతదూరాన ఉన్నా సరే బాబా పరిగెత్తుకొని రావాల్సిందే. అంత ఆర్తితో చెపుతారు. సాయిబాబా నామం ఎక్కడ చెపుతున్నాసరే తాళం వేసుకుంటూ ఉంటారు. పైకి నామం అనకుండా ఒక్కోసారి ధ్యానస్థులై ఉంటారు. ఆ సమయంలో గురువుగారి పాదాలకు నమస్కరిస్తే స్పష్టంగా వారిలో నుండి సాయిబాబా నామం వినబడేది. అది నా ఒక్కడి అనుభవమా? లేక అందరికీ వినబడుతుందా అని కనుక్కుంటే అందరూ చెప్పిన మాటే. గురువుగారికి నమస్కారం పెట్టుకోవడమే కాదు, దగ్గరకు పోయినా వారి నుండి సాయిబాబా నామం స్పష్టంగా వినపడేది. గురువుగారు నోరు తెరవకుండానే వారి నుండి నామం వెలువడుతుందీ అంటే తప్పకుండా వారి శ్వాసలో సాయిబాబా, హృదయస్పందనలో సాయిబాబా, అంతేకాదు వారి అణువణువునా సాయిబాబా ఉన్నారని స్పష్టమవుతుంది. నామమహిమకు ఎందరో భక్తులు ఎన్నో విధాల అనుభూతి పొంది వాళ్ళ అనుభవాన్ని లోకానికి చాటారు. గురువుగారు చాటిన **'సాయినామ మహిమ అనితరసాధ్యం'**. సమర్థ సద్గురు సాయినాథునికి సంపూర్ణ శరణాగతి చెందడం పరిపూర్ణంగా సాధ్యమేనా అనే సందేహం గురువుగారు బాబా పట్ల చూపుతున్న భక్తి శ్రద్ధలను చూస్తే పటాపంచలైపోతుంది. బాబా ఫోటో అంటే వారి దృష్టిలో సాక్షాత్ బాబానే. పొరపాటున మనం బాబా దగ్గరకు పోబోతుంటే చిన్నపిల్లలను మందలించినట్టు జాగ్రత్త అంటూ హెచ్చరిస్తారు. బాబా ఫోటోకి నమస్కారం పెడుతున్నపుడు చూడాలి. సాక్షాత్ బాబా మనకు ప్రత్యక్షమైతే మనం ఏవిధంగా నమస్కరిస్తామో ఆ విధంగా నమస్కరిస్తారు. బాబా ఫోటోని ఎంతో శ్రద్ధతో తుడిచి మాల వేస్తుంటే సాక్షాత్ బాబా కంఠసీమకు గురువుగారు అలంకరించిన భావం మనకు కలుగుతుంది. అగరుబత్తిని వెలిగించి ఎంతో భక్తితో బాబాకు త్రిప్పి క్రింద ఉంచి నమస్కరించుకొనేటప్పుడు చూడాలి గురువుగారి వదనం. ధుని ముందు కూర్చున్న బాబాతో ఆత్మనివేదనం చేసుకుంటున్నారేమోననిపిస్తుంది. నమస్కరించి వారి ఆసనంపై కూర్చున్న తరువాత కూడా బాబాను చూస్తున్నప్పుడు ఎదురుగా బాబానే ఉన్నారన్న ఎఱుకతో ఉంటారు తప్ప బాబా అంటే ఎప్పుడో సమాధి అయిన మహాత్ముడని, వారిని గుర్తుచేసుకునే విధానంలో భాగంగా బాబా ఫోటో పెట్టుకున్నామని ఉండదు. సాక్షాత్ బాబా ఎదురుగా కూర్చున్నామనే అద్భుతమైన ఆనందంలో (భావంతో)ఉండటం అందరం చూడవచ్చును. ప్రతి కదలికలో బాబాను స్మరించాల్సిందే. సద్గురు




**జీవితమున ఎంత కాలమైననూ ఒకే ఉత్సాహము కలిగి, కార్యదీక్షకు పూనుకొనుటయే శ్రద్ధ.**





మేరకు అతడు ఆదుకొంటూనే ఉంటాడు అని బోధపడుతుంది. ఇక కర్తవ్య నిర్వహణమే ఉంటుంది గాని ఫలితాలకై అర్రులు చాచడమన్నది ఉండదు. దానితో నిష్కామకర్మ అలవడుతుంది. లభించిన దానితో తృప్తిపడటమన్నది చేతనవుతుంది. మనకు లభించవలసినది ఎప్పుడూ లభిస్తుంది. అది ఎక్కడికీ పోదు అన్న సత్యం గమనికకు వస్తుంది. దానితో ఇక ఫలితాలపై వ్యామోహం కలగమన్నా కలుగదు. కర్తవ్యనిర్వహణ ఫలితాలనుబట్టిగాక, పరమాత్మను బట్టి జరుగుతుంది. దీనితో జన్మకర్మలు దివ్యములైనవి అవుతాయి. మన జీవితం సృష్టి ప్రణాళికలో భాగం అవుతుంది. మన నుండి సాగేది సృష్టికర్మ అవుతుంది. ఇక సొంతకర్మ ఉండదు. కాబట్టి కర్మబంధం ఉండదు. మోక్షస్థితిలో కర్తవ్య నిర్వహణ సాగుతూ ఉంటుంది.

ఫలితాలపై ఆపేక్ష జారిపోయినట్లుగానే మరొక విశేషం జరుగుతుంది. అనన్య చింతన అలవడుతుంది. ఇందరు దేవుళ్ళు లేరు. ఒక్కడే దేవుడు! కనుక వేరుగా కొలవవలసిన పనిలేదు. నేరుగా కొలవవచ్చు అని తెలుస్తుంది. విభిన్నంగా కనబడుతున్న ఈ దేవతామూర్తులందరూ కూడా ఆ దేవదేవుని వివిధ భంగిమలేనని తెలుస్తుంది. కనుక ఇందరు లేరు. ఇన్ని ఉపాసనలు లేవు. ఉన్న దైవము ఒక్కడే. ఏ మూర్తిని మనం పూజించినా ఆ నమస్కారం అందుతున్నది అతడికే అన్న సత్యం బోధపడుతుంది. దానితో వివిధత్వం కరిగిపోయి, ఏకత్వం అనుభవానికి వస్తుంది. ఏకభక్తి, ఏకాంతసేవ, అనన్యచింతన అంటే ఏమిటో బోధపడుతుంది. అందరిలో, అంతటా వ్యాపించి ఉన్న ఒకే 'నేను' స్పష్టంగా పొడగడుతుంది. 'నాది' అనబడే దేహరాజ్యం 'నేను' అనబడు దైవానికి శరణాగతి చెందుతుంది. దానితో 'నేను' అనబడు దైవం యొక్క చరణారవిందాలు 'నాది' అనబడు దేహరాజ్యంపైన ముద్రింపబడతాయి. దేహరాజ్యం కూడా దేవుని రాజ్యమవుతుంది. దేవుని పాలనలో అది ముందుకు సాగుతుంది. దేవుని ప్రణాళికలో భాగంగా ఇక మన జీవితం వ్యక్తమవుతుంది. ఈ మన జీవితం ఆ దేవదేవుని దివ్యమైన ఉచ్చారణ అవుతుంది.

ఇలా జ్ఞాని (ముముక్షువు) అనబడు స్థితిలో నిష్కామకర్మ ఏకభక్తి అనగా అనన్యచింతన వ్యక్తమవుతాయి. కర్తవ్యనిర్వహణకు వేరే కారణం ఉండదు. దేవదేవుని పైన ప్రేమ కొద్దీ అది సాగుతూ ఉంటుంది. దేవదేవుని పైన ప్రేమకు కారణం ఉండదు. అతడిని ప్రేమించకుండా ఉండలేని స్థితి ఉంటుంది. అతడిని ప్రేమించడం, అతడిని అనుసరించడం మన మనస్సుకు స్వభావమవుతుంది.




**పరిపూర్ణ గురుస్మరణమున వికాసము కలుగును.**

అలాంటి స్థితిలో దేవదేవుని అనుగ్రహం కూడా మనపై అపారంగా వర్షిస్తుంది. అతని పరమప్రేమ అనుక్షణం అనుభవానికి వస్తుంది. దైవం ప్రేమ స్వరూపుడు అన్న పెద్దల వాక్యానికి అర్థమేమిటన్నది ఇక అనుభవానికి వస్తుంది. ఇలా నాలుగు దశలలో మానవుడు దైవానికి దగ్గరవుతున్నాడు. నాల్గవ దశలో అతడికి పరిపూర్ణత లభిస్తుంది. ముందున్న మూడు దశలలో ప్రయాణం సాగుతున్నది కాని పరిపూర్ణత అంతగా లేదు. ఆర్తి ఉపశమించినట్లు గోచరించగానే దైవస్మరణ వెనుకబడవచ్చు. ఆపదలలో ఉన్నప్పుడు ఏడుకొండలవాడికి మొక్కుకొని ఆపద గడిచి, తరువాత దశాబ్దాలు గడిచి వృద్ధాప్యం వస్తున్నా ఏడుకొండలు ఎక్కడాన్ని వాయిదా వేస్తున్న వాళ్లెందరు లేరు. ఆర్తి తగ్గి, అవసరం గడిచేటప్పటికి దైవం యెడల కూడా ఏమరుపాటు వచ్చేస్తున్నది. ఉపేక్ష కలుగుతున్నది. అతడు సహకరించిన మాట నిజమే! కాని వెళ్లిరావాలంటే మనకెన్ని పనులూ, ఎంత కథా, ఎక్కడ ఖాళీ! అనిపిస్తుంది. మనస్సు కూడా ఈ ఆలోచననే గెలిపిస్తుంది.

ఇక రెండవదశ జిజ్ఞాస. ఈ జిజ్ఞాసలో కూడా ఏమరుపాటు కలగడానికి అవకాశం ఉంది. కష్టాలు గడిచి, జీవితాన ఒక స్థిరత్వం వచ్చింది అనేసరికి జిజ్ఞాస కొంత తగ్గవచ్చు లేదా ప్రయోజనాపేక్ష కొంత కలుగవచ్చు. ఏ మంత్రానికి ఎంత బలం, ఏ దేవునికి ఎంత మహిమ, ఏ ఉపాసన తొందరగా సిద్ధిస్తుంది. మొదలయిన అంశాలు జిజ్ఞాసగా చెలామణి కావచ్చు. అది కూడా తెలుసుకోవడమే కదా అనిపించవచ్చు. అర్థార్థి స్థితిలతో మనిషిని ప్రయోజనాపేక్ష నడిపిస్తుంది. ఆ ప్రయోజనాపేక్ష దేవుని మూర్తులను విడివిడిగా చూచే స్థితిని కూడా కల్పిస్తుంది. దానితో మనిషి మనసుకు వివిధత్వమే తప్ప ఏకత్వం అనుభవానికి రాదు. అసలాస్థితి అంతుబట్టదు.

జ్ఞానస్థితి పూర్ణస్థితి, ప్రయోజనాపేక్ష కరిగిపోయి, నిష్కామకర్మ నడిచేస్థితి, వివిధత్వమన్నది కరిగిపోయి, ఏకత్వమన్నది అనుభవానికి వచ్చే స్థితి! ఈ స్థితిలో తనకూ, మానవునకూ బేధమే లేదనంటున్నాడు దేవదేవుడు. నేను అతడికి ప్రియుడను, నాకు అతడు ప్రియుడు. నిజమునకు జ్ఞాని అనగా నేనే! అన్నది అతడి వాక్కు.

అయితే అతడు పై మూడు స్థితులలో ఉన్నవారిని కూడా భక్తులుగానే గుర్తిస్తున్నాడు. 'పరిణామవశాన వారిలో అపరిపూర్ణతలు వ్యక్తం కావచ్చు. ఆ అపరిపూర్ణతలను నేనంతగా పట్టించుకోను. ఆ అపరిపూర్ణతలలో నుండి కూడా వారు నన్ను స్మరిస్తున్నారు కదా! అది చాలు. ఆ స్మరణే వారికి క్రమంగా





**విశ్వప్రేమతో చరించి, జీవుల హృదయములలో అంతర్యామిగా నిలిచినవారు - సద్గురువు.**



**చెపుతున్నా అసహ్యించుకుంటారు.** గురువుగారికి దగ్గర చేర్చేది సత్యం అయితే దూరం చేసేది అసత్యం. దానికి ఉదాహరణగా రామకృష్ణ పరమహంస జీవితంలో ఒక సంఘటనను చెపుతారు. కాళికామాతకు తన సర్వస్వాన్ని అర్పించి కూడా వారు సత్యాన్ని మాత్రం తమ వద్దే ఉంచుకున్నారట. సత్యంపట్ల రామకృష్ణులకు ఎంతో ప్రేమయో కదా అనేవారు. జీవితంలో ఎవరైనా ఏ తప్పునైనా క్షమించవచ్చుగాని అబద్ధం చెపితే మాత్రం క్షమించకూడదు. ఏ తప్పునైనా సరిదిద్దవచ్చుగాని అసత్యవాదిని సంస్కరించడం చాలా కష్టం అని గురువుగారు అంటుంటారు. సత్యం భగవత్స్వరూపం అది లేనిదే జగత్తుకు మనుగడే లేదు అని, సత్యంతోనే జ్ఞానం పొందగలమని గురువుగారు పలు సందర్భాల్లో చెప్పేవారు.

మనం గురువుగారికి చెపుతున్న విషయాలన్నీ కళ్ళు మూసుకుని వింటూ ఊ కొడుతూ ఉండి పొరపాటున అబద్ధం చెప్పబోయామా వెంటనే వినడం ఆపి గంభీరంగా ఊ అని గద్దిస్తారు. మనం అసత్యం చెప్పకముందే వారి నుండి వచ్చే రియాక్షన్ అది. ఇక చెపితే మనపని గోవింద! అలాంటి సత్యస్వరూపినితో ఒకసారి పొరపాటున అబద్ధం చెప్పబోతే వారు తీవ్రమైన స్వరంతో **'మీ ఆలోచన పుట్టీ పుట్టకముందే నేను మీలో ఉన్నాను'** అన్నారు. శాస్త్రాలలో చెప్పే 'పర' అంటే అదేననిపించింది. అన్ని జీవులలో అధివసించి ఉన్న పరమాత్మే వారు గాకుంటే వారి నోటి నుండి ఆ మాట రాదు. ఈ విధంగా **'తాను భగవంతుడినని'** నాకు ముఖతః చెప్పినట్లయింది. 'నిరంతరం హరినామ స్మరణ చేసి నేనే హరినయ్యాను' అన్నారు బాబా. మొదట రోగార్తులకు మందులిచ్చి జబ్బు నయం చేసేవాడిని. తరువాత మందులివ్వడం మానివేసి, ఊదీనివ్వడం మొదలుపెట్టాను అన్నారు బాబా. సాటి మనిషి మీద ఉన్న సంబంధంతో వ్యధార్థులకు రోగాలు మాన్పుతూ ఉండటం వలననూ, నిరంతరం హరినామ స్మరణ చేయడం వలన అహంకారం నశించి వ్యక్తిత్వం మాయమై ఎవరినైతే భగవంతుడని స్మరణ చేయడం జరిగిందో ఆ భగవంతునిగా తాదాత్మ్యం చెంది భగవంతుడయ్యారన్నమాట, అదే బాబా చెప్పింది. అంటే **'నిరంతర నామస్మరణ'** మహిమ అలాంటిదని అర్థమవుతుంది.

సాయి చూపిన బాటలో నడిచి, సాయి స్మరణలో ఏకమై, సాయినామాన్ని ఏమరగక లోపల స్మరిస్తూ బాబా నామం తప్ప, ఇంకే ఆలోచనా రానీయకుండా సాధన చేసి, సాయి చెప్పిన గమ్యానికి చేరిన సద్గురు స్వరూపులు గురువుగారు. మనస్సంతా నామం తప్ప ఇంకేమీ ఉండని అద్భుత స్థితి సాధించిన గురువుగారు




**నిరంతర తత్త్వము సాధించుటకు శ్రద్ధ మూలసూత్రము.**

## శ్రీ బాబూజీ

***(విజయదశమి సంచిక తరువాయి)*** రమణమహర్షిని గురించి ప్రఖ్యాత రచయితలైన గుడిపాటి వెంకటాచలం వ్రాసిన భగవాన్ స్మృతులు అనబడే భక్తుల అనుభవాల సంకలనానికి వ్రాసిన ప్రస్తావన అంటే గురువుగారికి చాలా ఇష్టం. దానిలో చలం వ్రాసిన మహాత్ముని వర్ణన, వారిని ఆశ్రయించివలసిన ఆవశ్యకత, వారు చూపిన మార్గదర్శకత్వంలో మనం ఎలా నడుచుకోవాలి అనే అంశం మన సాధనకు ఎంతో దోహదం చేసి సరైన మార్గాన సాధనను నడుపుతాయి. చలంగారంటే గురువుగారికి ఉన్న గౌరవం అపారం. తాను నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరిస్తూ నిర్మొహమాటంగా ప్రపంచానికి చెప్పగల గొప్ప కళాపిపాసి, మానవతావాది, రచయిత అని గురువుగారి అభిప్రాయం. చలంగారి శైలి ఎంత హృద్యంగా అందరూ చదివి అర్థం చేసుకొనేలాగా ఉంటుందని. సాహిత్యం మీద ఎంతో పట్టు ఉన్న రచయితని, వారి భాషలో పలికే భావం హృదయానికి తాకి మనలో ఆలోచన కలిగిస్తుందని. వారిలో సిన్సియారిటీ అన్నింటికన్నా తనకు నచ్చుతుందని గురువుగారు ఎన్నోసార్లు ప్రస్తావించారు. భగవాన్ గురించి మనం తెలుసుకునేందుకు మొట్టమొదట గురువుగారు సజెస్ట్ చేసే పుస్తకం **'భగవాన్ స్మృతులు'**. దానిలోని ఇంట్రడక్షన్ తప్పక చదివి తరువాత పుస్తకాన్ని రిలాక్స్‌గా చదవమంటారు గురువుగారు. చలంగారితో పర్సనల్‌గా సంబంధం ఉంది. వారిని కలసి ప్రత్యక్షంగా మాట్లాడి ఉన్నారు.

భగవాన్ స్మృతులు తరువాత గురువుగారు రికమెండ్ చేసే పుస్తకం **'సూరినాగమ్మ లేఖలు'.** నాగమ్మగారి శైలి ఎంతో అద్భుతమైనదని వారి ద్వారా మనం భగవాన్ గురించి ఎంతో తెలుసుకోగలిగామని వాటిని కూడా ఎంతో రిలాక్సింగ్ చదివి ఆనందించాలని గురువుగారు చెబుతుంటారు. గురువుగారి జీవితం అంతా సమర్థ సద్గురు సాయినాథుని సూక్తులకు ఉదాహరణలా ఉంటుంది. బాబా సూక్తులలో అతి ముఖ్యమైన సూక్తి అయిన **'నువ్వు సత్యాన్ని అంటిపెట్టుకో, నేనెప్పుడూ నీ చెంతనే ఉంటాను'** అన్నదానిని వారి జీవితంలో అడుగడుగునా చూడవచ్చును. సత్యంపట్ల వారికున్న అభిరుచి ఎంతదంటే వారి పెన్‌నేమ్ (కలంపేరు)ని **'సత్యకామ'** అని పెట్టుకున్నారు. ఆ పేరు వెనుకనున్న ఉద్దేశ్యాన్ని వివరిస్తూ జాబాలోపనిషత్తుని వ్రాసిన సత్యకామ జాబాలి మహర్షి యొక్క చరిత్రను చెపుతారు. **వారు జీవితంలో అబద్ధం ఎప్పుడూ చెప్పరు సరిగదా! ఎవ్వరు**





**మనలను, మన మనస్సును, మనవి అనుకొను వాటిని ఈ మొత్తమును గురువునకు అర్పించుటకు అభ్యాసము చేయవలెను.**



పరిపూర్ణతను అందించగలదు. కనుకనే వారికి కూడా నేను జ్ఞాని సరసన నిలబడే అవకాశం ఇస్తున్నాను – అన్నది భగవానుని అభయ వచనం. జ్ఞాని స్థితిలో మిగిలిన మూడు స్థితులను చేర్చి నాలుగు విధాలుగా మానవులు నన్ను భజిస్తున్నారు. నాలుగు దశలలో నన్ను చేరుతున్నారు. ***అందరూ నా భక్తులే! నన్ను చేరుకుంటున్నవారే! అనడం ఉన్నదే, అది అపారమైన అతడి అనుగ్రహానికి నిదర్శనం.***

నిజానికి ఆర్తస్థితికీ, జ్ఞానస్థితికీ ఎంత తేడా ఉన్నది? అలాగే మిగిలిన స్థితులకూ, జ్ఞానస్థితికీ ఎంత తేడా ఉన్నది? అయినప్పటికీ దేవదేవుడు ఆ తేడాలను పట్టించుకోలేదు. పైగా ఆ తేడాలను సరిచేస్తున్నాడు. తన అభయముద్ర స్పర్శతో మన అపరిపూర్ణతలను పరిపూర్ణతవైపుగా నడిపిస్తున్నాడు. క్రమంగా, ఆ మూడు స్థితులవారిని నాలుగవ స్థితిలోనికి నడిపిస్తున్నాడు. అలా నడిపించుకొంటూ వచ్చి, చూశారా ఈ స్థితి ఎంత బాగున్నదో, ఇప్పుడిక మీరే నేను. నేనే మీరు అంటున్నాడు. అలాంటి స్థితిని వారు పొందేవరకు దేవదేవుడు బాధ్యత పడుతున్నాడు.

ఈ సందర్భంగా మనమొక సూక్ష్మాన్ని గమనించాలి. మానవులు దేవదేవుని నాలుగు విధాలుగా చేరుతూ ఉంటారు. తెల్లవారిలేస్తే మనకు చేరవచ్చేవారిలో ఆర్తులుంటారు. జిజ్ఞాసువులుంటారు. అర్థార్థులుంటారు. జ్ఞానులుంటారు. ఆర్తులు తమ ఆర్తిని తీర్చమంటారు, ఆర్తి తీరడం ఆలస్యం. కనపడటం తగ్గిస్తూ ఉంటారు. జిజ్ఞాసువులు మనను అధ్యయనం చేస్తూ ఉంటారు, విశ్లేషిస్తూ ఉంటారు. తమకు నచ్చినపుడు దగ్గరగా మెలగుతూ ఉంటారు. తమకు నచ్చనపుడు దూరంగా తిరుగుతూ ఉంటారు. అర్థార్థులు ప్రయోజనాపేక్షతో మన యెడల ప్రవర్తిస్తూ ఉంటారు. లభిస్తున్న ప్రయోజనాన్ని బట్టి దగ్గరగానో, దూరంగానో ఉంటూ ఉంటారు. ఇక జ్ఞానులు, సాధారణంగా వీరి సంఖ్య తక్కువగా ఉంటుంది. వీరు మాత్రం మనను మనంగా ప్రేమిస్తారు, నిష్కామంగా ప్రేమిస్తారు. అకారణంగా ప్రేమిస్తారు. ఎల్లకాలమూ ఒకేలా ప్రేమిస్తారు. ఆ ప్రేమకు ఎక్కువ తక్కువలుండవు, ఎగుడుదిగుడులుండవు. మనకనిపిస్తుంది కదా! మన చెంతకు చేరే వాళ్లందరూ ఇలా ఉంటే ఎంత బాగుంటుందని! బాగానే ఉంటుంది కానీ అది సాధ్యపడదు. నాలుగు విధాలవారూ చేరుతూనే ఉంటారు. అయితే మిగిలిన మూడు తరగతుల వారిని మనం చిన్నచూపు చూడకూడదు. మనం కూడా దేవదేవుని లాగానే నాలుగు విధాల వారి యెడల ప్రవర్తించాలి. ఎదిగి రావలసిన మూడు విధాల




**శత్రుత్వం అనేది చట్టపరమైన నేరం కాకపోవచ్చును. కాని అది మన ఆధ్యాత్మిక పురోగతికి అడ్డుగోడ.**

వారికీ తగిన దోహదాన్ని ప్రేమతో అందించాలి. క్రమంగా వారు కూడా జ్ఞాని స్థితిని పొందేలాగున చూడాలి. అప్పుడు దేవదేవుడు మనను మెచ్చుతాడు. మనము కూడా తనవలె ప్రవర్తిస్తున్నందుకు ముచ్చటపడతాడు. మనయెడల అతడు ముచ్చట పడటం కన్నా మనకు కావలసినదేమున్నది!

**– పార్థసారథి ప్రవచనాలు**

## ధూళి దర్శనం

ధూళి దర్శనం అంటే ఏమీ లేదు, రాగానే దర్శనం చేసుకోవడం. మనం అంత ప్రయాణం చేసి వచ్చాం. మన ఊరి నుండి శిరిడీకో, తిరువణ్ణామలైకో వచ్చాం. రావడం రావడం నేరుగా వచ్చేసి, దేని కోసం అయితే వచ్చామో మనం అక్కడ బయట నిలబడేసి నమస్కారం చేసుకొని, తరువాత రూముకి పోయి, స్నానం గీనం చేసి రావడాన్ని ధూళి దర్శనం అంటారు.

దేనికోసం వచ్చామో మొట్టమొదట మన ప్రాధాన్యత అది, మన ప్రాధాన్యత అది అని తెలపడాని కోసం శిరిడీకి వెళ్లగానే ముందు మందిరం దగ్గరకు వెళ్లిపోయి, ఒక్కసారి నమస్కారం చేసుకొని రూము దగ్గరకు వెళ్లాలి. మనం ఏం చేస్తాం? ముందు రావడం రావడం 500 రూముల దగ్గర ఆగిపోతాం, అక్కడ ఆగి ముందు రూములు చూసుకొని, స్నానం గీనం చేసుకొని, టిఫిన్‌లు చేసి ఇంకా వీలయితే పెత్తనాలన్నీ చేసుకొని ఆ తరువాత నెమ్మదిగా పోతాం. వి.ఐ.పి. పాస్‌ల గురించి ప్రయత్నం చేసుకొని, ముందు వాళ్ళ దగ్గరకు పోతాం ధూళి దర్శనానికి. ఆఫీసర్ దగ్గరకో, ఎవరి దగ్గరకో ఒక వి.ఐ.పి. పాస్ కోసం అది తీసుకొని నా అంత వి.ఐ.పి. లేదు కదా అని ఆయన దగ్గరకు పోతాం. అయామ్ కమింగ్, వి.వి.ఐ.పి. కమింగ్ బాబా, అయామ్ వి.ఐ.పి.... కాబట్టి ఇట్లాంటి హాస్యాస్పదమైన పనులు చేయకుండా ముందు రాగానే మనం దేని కోసమైతే వచ్చామో, నేరుగా అక్కడికి పోవడం, నమస్కారం చేసుకొని, బాబా నీ కోసం వచ్చాం, ఇదిగో నేను వచ్చేస్తున్నా, ఇక తరువాత జరిగేదంతా నీవు చూసుకో! ఫస్ట్ రావడం, రావడం హాజరు వేయించుకోవడంలాగా!

***పాస్ ఉపయోగించి దర్శనం చేసుకోవడంగాని, మందిర నిర్వహకులే పిలిచినా, వి.ఐ.పి. దర్శనం చేసుకోవడంగాని గురువుగారు ఎన్నడూ చేయలేదు.***

భక్తుడు : వారు అంతగా పిలుస్తుంటే వెళితే ఏం సార్?

గురువుగారు : మనమేమన్నా బాబా దగ్గర విఐపిలమా, అలాదర్శనం చేసుకోవడానికి. మనం బాబా సేవకులం, అలా క్యూలో నిలబడి, బాబా ధ్యాసలో ఉండి, బాబాను దర్శించుకుంటే ఆ ఫలితం వేరు. బాబా ముందు వి.ఐ.పి.గా నిలబడి, ఆ గుర్తింపుతో బాబా వద్ద నుండి వచ్చేది వేరు' అన్నారు. (ఎవరైనా








పాసుమీదగాని, వి.ఐ.పి.గా దర్శనానికి వెళితే గురువుగారు ఇష్టపడేవారు కాదు)

**బాబా సన్నిధిలో :**

శిరిడీలో దిగితే అన్నాసాహెబ్ ధభోల్కర్ మొదట కలిసింది లక్ష్మణ కృష్ణాజీ నూల్కర్ అనే సబ్‌జడ్జీని. 'బాబాను వెంటనే దర్శనం చేసుకోండి–భక్తులందరితో కలిసి బాబా సాఠెవాడా దగ్గర ఉన్నారు. మొదట ధూళి దర్శనం చేసుకోండి' అని చెప్పారు నూల్కర్.

అలా నూల్కర్ సలహానుసరించి, సాయి ఉన్న ప్రదేశానికి పరుగుతీసి, (ధూళితో) ఉన్న బాబా పాదాలకు నమస్కారం చేసాడు. అప్పటి తన అనుభూతిని ఇలా "నా నయనాలు సజలమయ్యాయి, ఇంద్రియాలు నిశ్చలమయినాయి, ఆకలి దప్పులు హరించుకుపోయాయి, ఆనందం వెల్లి విరిసింది" అంటూ ఒక్క మాటలో "కాకి వంటి నేను సాయిచరణ మానససరోవరంలో హంసనైపోయాను" అని వ్రాసుకున్నాడు హేమాడ్‌పంత్.

**రమణుల సన్నిధిలో :**

రమణ స్మరణామృతం రచించిన గుర్రం సుబ్బరామయ్యగారు రమణుల దర్శనానికి వెళ్లారు. (బస్సులోగాని, రైలులోగాని, ఏ వాహనం ఎప్పుడొస్తుందో సర్వజ్ఞులైన రమణులకు తెలుస్తుంది) అలా వచ్చిన సుబ్బరామయ్యగారిని "ఏం ఆలస్యంగా వచ్చారేం", రైలు వచ్చి చాలా సమయం అయిందిగా" అంటూ "మధ్యలో ఎక్కడైనా ఆగారా?" అని అడిగారు.

"అవును భగవాన్! మధ్యలో ఒక భక్తుడు కనిపించి, స్నానాదికాలు ముగించుకొని భగవాన్ దగ్గరకు వెళ్దామంటే, సరేనని స్నానం చేసి వస్తున్నాను" అని సమాధానం చెప్పారు. 'అది విన్న భగవాన్, చిరునవ్వుతో "మీకు తెలియదా! భక్తులు నా దగ్గరకు ఎట్లా ఉన్నా వాళ్ళు అట్లా రావచ్చును. అది ధూళి (పాద) దర్శనం" అన్నారు.



భక్తుడు తన ఇష్టదైవాన్ని ఎంత త్వరగా చూద్దామని ఆరాటంతో ప్రయత్నిస్తాడో, ఇష్టదైవం కూడా తన దరిదాపుల్లోకి వచ్చిన భక్తుల్ని తొందరగా చూద్దామనే తహతహ ఉంటుంది కాబోలు. బహుశ ధూళి దర్శనంలోని అంతరార్థం ఇదే కావచ్చు.

**– శ్రీబాబూజి**

